ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, జనవరి 13, 2026 | సంపుటి - 22 | సంచిక 112 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

అక్రమార్కుల భరతం పడతాం

## కబ్జాలపై ఉక్కుపాదం



**హైదరాబాద్, నినాదం:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం లో ఎస్. ఎస్. ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం నాడు మంత్రిగారు శంకుస్థాపన చేశారు.

### పేదల, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

2

- రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలు
- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాల నిర్మాణం
- ఐదేళ్ల పాటు నిర్వహణ కూడా భవన నిర్మాణ దారులదే
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!



- ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు'
- తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు
- సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు
- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి
- వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. నగదు పురస్కారం

గరీబోడిది కూలగొట్టు..

## బలిసినోడికి సెల్లార్ కట్టు !

- ఎమ్మెల్యే కనుసన్నల్లో ఎన్నో అవినీతి సెల్లార్లు
- యథేచ్ఛగా మున్సిపల్ స్థలాలు కబ్జా
- అమలుకు నోచుకోని 30 ఫీట్ల నిబంధన

ఐదేళ్ల అవినీతి అధ్యాయం4




**జగిత్యాల ప్రతినిధి, జనవరి 12 (నినాదం):**
జగిత్యాల మున్సిపల్ పట్టణం జంబి గద్దె ప్రాంతంలో 20 ఏళ్ల కింద నిర్మించుకున్న ఓ పెంకుటిల్లు గోడ ఒక ఫీట్ ముందుకు జరిగిందని మున్సిపల్ అధికారులు అత్యుత్సాహంగా గోడ కూల గొట్టి నిజాయితీ చాటుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా 30 ఫీట్ల రోడ్డు పక్కన సెల్లార్తో నిర్మించిన ప్రైవేటు ఆసుపత్రికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తారు. ఏంటి దౌర్భాగ్యం..? 2016 అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 30 ఫీట్ల రోడ్డు నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. 30 ఫీట్ల రోడ్డు సైడ్ బహుళ అంతస్తుల భవనాలు సెల్లార్ ల తో. నిర్మించుకోవాలంటే

▸▸తరువాయి2లో..

చలానా పడగానే..

### ఖాతాలో కట్ కావాలి

- ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి
- అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, నినాదం:**
వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండిరగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

2

జిల్లాల పునర్విభజనపై

# కమిటీ



*తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.*

రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు

### అశాస్త్రీయంగా జిల్లాల విభజన

- వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం
- టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 12(నినాదం):**
గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడిరచారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

▸▸తరువాయి2లో..

## దివ్యాంగులకు

### మానవీయకోణంలో సహకారం

- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సీఎం రేవంత్




**హైదరాబాద్,జనవరి 12(నినాదం):**
దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు.

▸▸తరువాయి2లో..

## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు



- ఎరువుల ఇవ్వలేని వాడు... ఏం ఉద్ధరిస్తాడు
- గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

2

### పాక్, బంగ్లాలో హిందూ మహిళలను ప్రధానిని చేయమంటారా

ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్

### పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికిచెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



*వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పని దినాలను 125కి పెంచామన్నారు.*

## జెండా మార్చగానే సరిపోదు.. ఆలోచన మారాలి

- ఐదేళ్ల లో 16 మంది కమిషనర్లుమారడం దేశ చరిత్రలో లేదు
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



12

**జగిత్యాల ప్రతినిధి, జనవరి 12 (నినాదం):**
గడిచిన ఐదేళ్లలో జగిత్యాల మున్సిపాలిటీ 16 మంది మున్సిపల్ కమిషనర్లను మార్చారని ఇందులో ఎనిమిది మంది జైలు పాలు కావడం దేశ చరిత్రలోనే లేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా భవన్లో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలన అధికారుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకర మన్నారు. జగిత్యాలలో నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా చేపట్టడం. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### భారత్ మాకు నిజమైన భాగస్వామి

నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే

అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

6



భారత్`అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు.

## సివిల్ సూట్ ద్వారా పరిష్కరించుకోండి



### నల్లమలసాగర్ ఇష్యూపై సుప్రీం తీర్పు

సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ

సుప్రీం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ, నినాదం:**
నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ధర్మాసనం వెల్లడిరచింది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన

▸▸తరువాయి2లో..

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

- ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న
- నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం
- అధికారుల తీరుపై మండిపడ్డ సీఎం చంద్రబాబు

### అద్భుత రాజధాని నిర్మించి చూపుతాం

- అమరావతిని శ్మశానం..ఎడారి అని అన్నారు
- వృధా జలాలలు వాడుకుంటే తప్పేంటి
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

5 ఏపీ వార్తలు



## సివిల్ సూట్ ద్వారా పరిష్కరించుకోండి..

మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

**మహబూబ్‌నగర్,నినాదం:**

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్టాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసిండ్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్లుండె, ఇప్పుడు ఎట్లున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసిండ్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, వోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్‌వెండిరగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

**డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్ :

సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

# జిల్లాల పునర్విభజనపై కమిటీ

మొదటిపేజీ తరువాయి

ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండిరగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.



### దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడిరచారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# గరీబోడిది కూలగొట్టు.. బలిసినోడికి సెల్లార్ కట్టు!

మున్సిపల్ నిబంధనల ప్రకారం 15 ఫీట్లు సేంట్ బ్యాక్ జరగడమే కాకుండా కనీసం 300 నుంచి 500 గజాల స్థలాన్ని ఆ యజమాని కలిగి ఉండాలి. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించిన ప్రైవేటు ఆసుపత్రులలో 90% నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినవే మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. గరీబోడి గోడకు ఒక నీతి.. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్మాణానికి మరో నీతి, తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే అయినా ఇలా ప్రవర్తిస్తారా..? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో 15 ఫీట్ల రోడ్డు పక్కన సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేకి ఎంత ఇస్తారో తెలియదు గానీ వార్డ్ కౌన్సిలర్‌కు 50 నుంచి లక్ష వరకు చెల్లించుకోవాలట. జగిత్యాల పట్టణం నిండా ఇలాంటి నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన అనేక అక్రమ కట్టడాలు ఈరోజు ఎమ్మెల్యే పనితీరును ప్రశ్నిస్తున్నాయి. పట్టణంలోని సార్గమ్మ గల్లి నుంచి వేణుగోపాల స్వామి గుడి కస్తూరి రాజనర్సయ్య రోడ్లో అనేక కొత్త భవనాలు 20 ఫీట్ల రోడ్డు నిబంధనను కూడా పాటించకుండా ఇదేచ్ఛంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు అడ్డు చెప్పక పోవడం విశేషం. కూలగొట్టిన ఇంటికి తిరిగి మున్సిపల్ అనుమతి తీసుకోవాలనే నిబంధనను పూర్తిగా తుంగలో తొక్కి నిర్మాణాలు జరుగుతున్నాయి. బైపాస్ రోడ్డు కరీంనగర్ నుంచి గొల్లపల్లి ధర్మపురి పైపు వెళ్లే రోడ్డులో సెట్ బ్యాక్ లేకుండ



బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. ఈ అక్రమ పర్మిషన్లకు మధ్యవర్తిత్వం వహిస్తున్నది ఎవరు..? వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టాలంటే ఎమ్మెల్యే అనుమతి మ్యాండేటరీ అయినప్పుడు ఏదేచ్ఛంగా అక్రమ నిర్మాణాలు చేసుకోవాలంటే ఎవరి పర్మిషన్ అవసరం.? ఎవరి అనుమతితో ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పట్టణ పౌరులు ప్రశ్నిస్తున్నారు. తహశీల్ చౌరస్తా నుంచి మార్కెట్ రోడ్డు కు వెళ్లే దారిని పూర్తిగా మూసేశారు. టవర్ నుంచి గంజి రోడ్డుకు 40 ఫీట్ల రోడ్డు ఉండాలి. ఇప్పుడు 20 ఫీట్ల కూడా లేదు. ఇదే టవర్ సర్కిల్ నుంచి తీన్ ఖని రోడ్డు 30 ఫీట్లు కూడా లేదు. జీవో 86 ప్రకారం 40 ఫీట్లు ఉండాలి కరీంనగర్ రోడ్డు నుంచి ఎల్ జి రామ్ లాడ్జి వరకు 100 ఫీట్ల రోడ్డు ఉండాలి. కరీంనగర్ నిజాంబాద్ నుంచి ప్రతిరోజు 970 ఆర్టిసి బస్సులు కొత్త బస్టాండుకు వెళ్తుంటే వస్తుంటాయి. ఇంత బిజీగా ఉన్న ఈ రోడ్డులో పూర్తిగా రోడ్డును. ఆక్రమించి దుకాణాలు వెలిశాయి. మున్సిపల్ స్థలాల్లో తిష్ట వేసి 30 ఫీట్ల రోడ్డు కూడా లేకుండా చేశారు . ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కంటి వైద్య నిపుణులు. ప్రతిరోజు ఇదే రోడ్డు గుండా వెళ్తుంటారు వస్తుంటారు. దృష్టిలోపమని పట్టణ ప్రజలు ఎవరు అనుకోరు. ఐదేళ్లు అనధికారిక ఎమ్మెల్యే గత ఏడేళ్ల నుంచి అధికారిక ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇవన్నీ సరి చేయగల సత్తా ఉంది. మనకెందుకులే అని నిర్లక్ష్యం కూడా ఉందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యే పరివారంలో కొందరు మున్సిపల్ స్థలాలను కబ్జా చేసి అద్దెలు వసూలు చేస్తున్నట్లు తీవ్రమైన విమర్శలు ఉన్నాయి ఈ మధ్యనే విద్యానగర్ లో 20 ఫీట్ల రోడ్డు పక్కన స్టేట్ బ్యాంక్ లేకుండా నిర్మించుకుంటున్న రెండు ఇండ్లకు ఇద్దరు ప్రజా ప్రతినిధులు పోటీ పడి కొబ్బరికాయ కొట్టడం అనేక విమర్శలకు దారి తీసింది. 1986లో అప్పటి మంత్రి రాజేష్ గౌడ్ తీసుకొచ్చిన మాస్టర్ ప్లాన్ జీవోలను ఇప్పటికి కూడా మున్సిపల్ చైర్ పర్సన్ లు అధికారులు అమలు చేయకపోవడం గమనార్హం. మున్సిపల్ పట్టణంలో జరుగుతున్న అక్రమాలు రాసుకుంటూ పోతే పుస్తకం .. తీస్తే సినిమా అవుతోంది.

## పాక్, బంగ్లాలో హిందూ మహిళలను ప్రధానిని చేయమంటారా

**హైదరాబాద్, నినాదం:**

వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త



ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ`జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడిరచారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## యూరియా వాడకం తగ్గించండి

**- ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది - రైతులకు మంత్రి తుమ్మల సూచన- డ్రోన్ స్ప్రేన్రు ప్రారంభించిన మంత్రి**

**ఖమ్మం, నినాదం :**

పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడిరచారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు.

# అక్రమార్కుల భరతం పడతాం - కబ్జాలపై ఉక్కుపాదం



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా నిర్మిస్తున్నామని తెలిపారు.
మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి – నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని జూన్ నాటికి ఈ భవనాన్నీ ప్రారంభించుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్స్ తోనే ఈ 12 సమీకృత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక సమీకృత భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు వాటిని నిర్వహించాలన్న నిబంధన కూడా పొందుపరిచామని తెలిపారు. ఇక్కడ కొత్తగా పెళ్లయి రిజిస్ట్రేషన్ కు వచ్చే జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా – సేవా కేంద్రంగా చూస్తోందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతో పాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు ఈ జాతరకు రావాలని మంత్రి పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి రాజీవ్ గాంధీ హనుమంత్, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డిఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!

తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

**అబ్బురపరిచిన సృజనాత్మకత**

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**విజేతలకు 'నగదు' కానుకలు**

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మి ప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్లు దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు

# ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

## ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న.. నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం

## అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు

**అమరావతి,జనవరి 12 (నినాదం):**

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలిపోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి




సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ఫైనాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు.

తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు.

## అమరావతిని స్మశానం.. ఎడారి అన్నారు

# అద్భుత రాజధానిగా నిర్మించి చూపుతాం

### వృథా జలాలలు వాడుకుంటే తప్పేంటి.. అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి,జనవరి 12(నినాదం):**

రాజధాని అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సిఎం చంద్రబాబు చెప్పారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. అధికారులతో సమీక్షలో సిఎం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయల సీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం




నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

# రెడ్ బుక్ పేరుతో అడ్డదిడ్డంగా కేసులు

### భోగి మంటల్లో రెడ్‌బుక్ తగలబెట్టండి: శ్యామల

**అమరావతి,జనవరి 12(నినాదం):**

రాష్ట్రంలో అమలవుతున్నట్లు చెబుతున్న 'రెడ్‌బుక్ రాజ్యాంగం' వల్ల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల మండిపడ్డారు.. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతి రైతు అన్నమో రామచంద్ర అంటూ లబోదిబో మంటూ ఏడ్చే పరిస్థితి నెలకొందని శ్యామల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. వచ్చే రెండు సంక్రాంతుల్లో ప్రజల ముఖాల్లో చిరునవ్వు కనిపించకపోవచ్చు.. కానీ, 2029 తర్వాత వచ్చే సంక్రాంతి నాటికి ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు తెచ్చే బాధ్యతను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇక, ఈ బోగి మంటల్లో రాష్ట్రానికి కీడుగా మారిన రెడ్‌బుక్‌ను తగలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి,



జోగి రమేష్, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేశారని ఆరోపించారు. ఇప్పటి పరిస్థితి ఏంటంటే.. ఈ రెడ్‌బుక్ రాజ్యాంగంలో కోడిని కోసినా కేసే.. కేక్ కట్ చేసినా కేసే.. అన్నట్టుగా పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రభుత్వ వ్యవస్థలు పని చేస్తున్నాయని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పరిస్థితులకు ప్రజలే తగిన సమయంలో గట్టి సమాధానం చెబుతారని, రాష్ట్రంలో మళ్లీ న్యాయం, సంక్షేమం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## నారావారిపల్లె చేరుకున్న

# మంత్రి నారా లోకేశ

### ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి నారావారిపల్లె చేరుకున్న మంత్రి

### రంగంపేట వద్ద తండ్రీకొడుకులకు ఘనస్వాగతం పలికిన నేతలు, ప్రజలు

### ఏటా స్వగ్రామంలో సంక్రాంతి వేడుకలు జరుపుకునే నారా, నందమూరి కుటుంబాలు

**అమరావతి,జనవరి 12(నినాదం):**


రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సంక్రాంతి సంబరాల కోసం సొంతూరికి చేరుకున్నారు. తన తండ్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో కలిసి చంద్రగిరి మండలం నారావారిపల్లెకు చేరుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు వారు సోమవారం ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా రంగంపేట వద్ద మంత్రి లోకేశ్‌కు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. తమను చూసేందుకు వచ్చిన ప్రతిఒక్కరినీ మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఫోటోలు దిగుతూ ఉత్సాహపరిచారు. ఏటా సంక్రాంతి పండుగను నారా, నందమూరి కుటుంబ సభ్యులు నారావారిపల్లెలోనే జరుపుకోవడం ఆనవాయతీగా వస్తోంది. ఈ సంబరాల్లో పాలొనేందుకు ఇరు కుటుంబాల సభ్యులు గ్రామానికి చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రి



లోకేశ్, వారి కుటుంబ సభ్యులు నాలుగు రోజుల పాటు నారావారిపల్లెలోనే బస చేస్తారు. బంధువులు, గ్రామస్థులతో కలిసి పండుగను జరుపుకుంటారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు సమాచారం.

## తిరుమలలో సమర్థంగా

# వైకుంఠ ద్వార దర్శనాలు: పార్థసారథి



**అమరావతి, జనవరి 12 (నినాదం):**

తిరుమలలో వైకుంఠ ద్వారా దర్శనాలు చక్కగా నిర్వహించామని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దర్శనాలు సమర్థంగా నిర్వహించామనే విషయాన్ని వైకాపా తట్టుకోలేపోతుందని విమర్శించారు. తిరుమలలో అపవిత్రం జరిగిందని దుష్ప్రచారం చేసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కుట్రలు పన్నినవారంతా పోలీసులకు చిక్కారని, నిందితులు భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులని తిరుపతిలో చెప్పుకొంటున్నారని తెలిపారు.

## మా ఐదేళ్ల అప్పులు...

# మీరు 18 నెలల్లో చేశారు

### మావి ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు

### బాబు చేసినవి రూ.3.02 లక్షల కోట్ల అప్పులు

### మాజీమంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు విమర్శలు

**అమరావతి,జనవరి 12(నినాదం):**

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పులతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే దాదాపు అదే స్థాయి అప్పులు చేసిందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు ఆరోపించారు. జగన్ హయాంలో మొత్తం ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో 18 నెలల్లోనే రూ.3.02 లక్షల కోట్ల అప్పులు చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు అంటే జగన్ హయాంలో చేసిన అప్పుల్లో దాదాపు 90 శాతం అప్పులను కేవలం ఏడాదిన్నరలోనే చేశారని అన్నారు. జగన్ అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని చెప్పిన వారు, చంద్రబాబు అప్పులు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అంటూ ప్రశ్నించారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.69 వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చిందని, 90 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించగలిగామని అంబటి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చినా, కూటమి ప్రభుత్వ హయాంలోనే దాదాపు రూ.20 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. అలాగే ఎన్నికల హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు 'టైగర్ ఆఫ్ మార్షల్' అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన అంబటి, ఆయనకు అనేక సామర్థ్యాలు, కళలు ఉన్నాయని ప్రశంసించారు. అయితే పవన్‌ను అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జనసేన నేతల నెత్తిన ఎక్కి టీడీపీ నేతలు ఆడుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెంగుళూరులో ఉంటూ వైఎస్ జగన్.. కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలపై



స్పందించిన అంబటి, జగన్‌కు ఇక్కడే శాశ్వత నివాసం ఉందని తెలిపారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌ల శాశ్వత నివాసాలు ఎక్కడున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. మీరు నదీ గర్భంలో ఉన్న ఇంట్లో ఉంటున్నారు అంటూ విమర్శలు చేశారు. జగన్ ప్రతీ వారం రాష్ట్రానికి వచ్చి ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. టీడీపీ నేతలు కడుపు మంటతో మాట్లాడుతున్నారని, జగన్ మాత్రం స్ట్రెయిట్ పాలిటిక్స్ చేస్తారని అన్నారు. డొంక తిరుగుడు రాజకీయాలు జగన్ చేయరని స్పష్టం చేశారు. సత్తెనపల్లిలో ఆరేళ్ల పాటు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించామని, గత ఏడాది కొన్ని పరిస్థితుల వల్ల చేయలేకపోయామని తెలిపారు. ఈ ఏడాది ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని, తమ సంక్రాంతి వేడుకలకు పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. మరోవైపు.. దైవాన్ని అడ్డం పెట్టుకుని తుచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జగన్‌ను హిందూ వ్యతిరేకిగా ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీ కుట్రలను వెంకటేశ్వర స్వామి కూడా క్షమించడు అంటూ అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మిగులు జలాలు వాడుకుంటే తెలంగాణకు నష్టం లేదు

### ఇరు రాష్ట్రాల్రు అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు లక్ష్యం

### మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి,జనవరి 12(నినాదం):**

తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో అభివృద్ధి చెందాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ` నల్లమల సాగర్‌కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు. పోలవరం దగ్గర వరదనీరు వాడుకోకుంటే నీళ్లన్నీ సముద్రం పాలవుతాయని అన్నారు. గోదావరిలో పుష్కలంగా నీరుందనే కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు. పోలవరం ` నల్లమల సాగర్




వల్ల తెలంగాణకు కూడా ఉపయోగం ఉంది. ఏపీకి సరిపోగా నీరు మిగిలితే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. అందుకే, పోలవరం ` నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ నష్టం లేదని చెబుతూనే ఉన్నాం. సముద్రంలో కలిసే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయని నిమ్మల వెల్లడిరచారు. పోలవరం ? నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఓ ట్విస్ట్ వచ్చి చేరింది.. సాంకేతిక కారణాల దృష్ట్యా తన పిటిషన్‌ను ఉపసంహరించు కున్నట్టు పేర్కొంది తెలంగాణ ప్రభుత్వం.. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు.. అయితే, పోలవరం` నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరాలను సుప్రీంకోర్టు డిస్పోజ్ చేయడంపై స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. వృధాగా సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం.. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎటువంటి నష్టం లేదని ముందు నుండి మేం చెబుతూనే ఉన్నాం అన్నారు..గత ఐదేళ్లలో గోదావరి వరద నీరు 1,53,000 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసింది.. ఈ సంవత్సరం కూడా 4600 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలోకి పోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరం కు ఏ మాదిరిగా అనుమతి ఇచ్చారో.. ఆ విధంగా దిగువన పోలవరం ? నల్లమల సాగర్ కు అనుమతి ఇవ్వమంటున్నాం. పోలవరం దగ్గర వరద నీరును ఉపయోగించుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవాలి, లేదంటే సముద్రంలో ఉప్పునీటిలో కలిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. గోదావరిలో పుష్కలంగా నీరు ఉందనే ఆనాడు రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరాన్ని తెలంగాణ నిర్మాణం చేస్తున్నా, మేం అడ్డుకోలేదు అన్నారు.. పోలవరం ? నల్లమల సాగర్ పూర్తైతే మన రాష్ట్ర ప్రయోజనాలు తీరిన తరువాత నీరు మిగిలితే తెలంగాణకు సైతం ఉపయోగం ఉంటుందని వ్యాఖ్యానించారు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు.



# కోనసీమలో సంక్రాంతి సంబరాలు

### రసవత్తరంగా పడవ పోటీలు

**కోనసీమ, జనవరి 12 (నినాదం):**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. కోనసీమ జిల్లాలో పడవ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కాలవరేవు తాడిపూడి వంతెన వద్ద ఆత్రేయపురం ఉత్సవం పేరుతో రెండవ రోజు పడవ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు ప్రారంభమైన పడవ పోటీలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ బోటు ఫెస్టివల్‌ను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా చూసేందుకు తరలివచ్చారు. ఇకపోతే గుంటూరు నగరంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పోటీలు నిర్వహించారు. మాజీ మంత్రి రోజా పాల్గొన్నారు. మహిళల ముగ్గుల పోటీల్లో మొదటి విజేతకు రూ.లక్ష, రెండో విజేతకు రూ.50 వేల చొప్పున బహుమతులు అందించారు. అనంతరం కోడిపందేలు నిర్వహించగా.. రాంబాబు, రోజా కోడి పుంజులను బరిలోకి వదిలారు. తాను ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నానని, గతంలో సత్తెనపల్లిలోనూ ఈ పోటీలు జరిగినట్లు అంబటి రాంబాబు తెలిపారు. రాష్ట్రంలో రాంబాబు అంటే సంక్రాంతి.. సంక్రాంతి అంటే రాంబాబు అంటూ అంబటికి రోజా కితాబిచ్చారు.

# ఏపీలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

### 14మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు

**అమరావతి, జనవరి 12 (నినాదం):**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఐఎ ఎస్‌లను బదిలీ చేసింది. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సమతుల్యంగా నడిపించేందుకు 14 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సం బంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .విజయానంద్ జారీ చేశారు. ఈ మార్పులు జిల్లాస్థాయి పరిపాలనా శాఖల్లో కీలక బాధ్యతలను పునర్విభజన చేసేలా ఉన్నాయి. ఈ బదిలీల్లో పలు ముఖ్యమైన మార్పులు ఉన్నాయి. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా శ్రీవాస్ నుపుర్ అజయ్ కుమార్ నియమితులయ్యారు. గిరిజన కో`ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీ కల్పన కుమారి బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పన కుమారి,విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కతవాటె మయూర్ అశోక్, గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా కతవాటె మయూర్ అశోక్, తిరుపతి జేసీ, తుడా వైఎస్ ఛైర్మన్‌గా ఆర్.గోవిందరావు, వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్, వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్‌గా నిధి మీనా నియామకం అయ్యారు. ప్రస్తుతం అనంతపురం జేసీగా ఉన్న శివ్ నారాయణ శర్మ బదిలీ అయ్యారు. అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా సి.విష్ణు చరణ్ నియామకం జరగింది. ఏపీటీఎస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ బదిలీ అయ్యారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు సూర్యతేజ, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్ నియమితులయ్యారు. వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎస్ఎస్ శోబిక, గిరిజన్ కో`ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీగానియామకం జరిగింది. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిల్ల విద్యాధరి బదిలీ అయి విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శివ్ నారాయణ్ శర్మ నియామకం జరిగింది. తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ బదిలీ అయి, పల్నాడు జిల్లా జేసీగా వి.సంజనా సింహ నియామకం అయ్యారు.

## సార్లంక గ్రామంలో అగ్నికి

# 40 పూరిగుడిసెలు దగ్ధం

**కాకినాడ, జనవరి 12 (నినాదం):**

కాకినాడ జిల్లాలోని రౌతులపూడి మండలంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి మండలంలోని ఉప ప్రణాళిక ప్రాంతమైన సార్లంక గ్రామంలో అగ్ని ప్రమాదంలో 40 పూరిళ్లు తగులబడ్డాయి. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.సార్ లంక గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంపై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పందించారు. సహాయక చర్యలో పాల్గొనాలని అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన దుస్తులు, ఆహారం, టార్చిలైట్లను అందించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక..

# పెండింగ్ బిల్లులు క్లియర్

**అమరావతి,జనవరి 12(నినాదం):**




ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఏపీ సర్కార్ సంక్రాంతి కానుక ఇచ్చింది. డీఏ, వివిధ రకాల పెండింగ్ బిల్లులను ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. డీఏ, డీఆర్ ఎరియర్స్, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు రూ.2,653 కోట్ల నిధులు విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్ ఎరియర్స్ కోసం రూ.1,100 కోట్లు, పోలీసులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవులకు రూ.110 కోట్లు, ఈఏపీ, నాబార్డ్, సాస్కీ, సీఆర్ఐఎఫ్ పనులకు రూ.1,243 కోట్లు మంజూరు చేసింది. దీంతో మొత్తం 5.7 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

# రైతులకు ఎరువుల పంపిణీ

**అమరావతి,జనవరి 12(నినాదం):**

రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు. సోమవారం వడ్డాది పీఏసీఎస్‌లో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. అన్నదాతల అవసరాలకు అనుగుణంగా అవసరమైతే మరింత లోడ్ తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారమే ఎరువుల వినియోగం ఉండాలన్నారు. అన్నదాతలు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.


# మన శరీరానికి... వెల్లుల్లి అందించే లాభాలు

మనం వంటల్లో వాడే అనేక పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి. దీనిని మనం ఎంతో కాలంగా వంటల్లో వాడుతున్నాం. దీని శాస్త్రీయనామం అల్లియం సాటివమ్. వంటల్లో వెల్లుల్లిని వాడడం వల్ల వంటలకు చక్కటి రుచి వస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అంతేకాకుండా వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. దీనిలో శోథ నిరోధక లక్షణాలతో పాటు యాంటీ మైక్రోబియల్ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. రోజూ వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన మొత్తం ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. వెల్లుల్లిలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు అధికంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లతో పోరాడే శక్తి పెరుగుతుంది.




### లివర్, కిడ్నీల ఆరోగ్యానికి..

వెల్లుల్లిని తీసుకోవడం వల్ల శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపించి శరీర ఆరోగ్యాన్ని ముఖ్యంగా కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడడంలో వెల్లుల్లి మనకు ఎంతగానో సహాయపడుతుంది. వెల్లుల్లి జీర్ణ వ్యవస్థలోని మంచి బ్యాక్టీరియాను పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. దీంతో జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు జీర్ణ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తద్వారా శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. వెల్లుల్లిలో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. అలాగే వివిధ రకాల క్యాన్సర్లలో కణ మరణాన్ని కూడా వెల్లుల్లి ప్రేరేపిస్తుంది. ఇలా అనేక రకాలుగా వెల్లుల్లి మన మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుందని దీనిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

రోగనిరోధక శక్తి పెరగడం వల్ల జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ ల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. వెల్లుల్లి నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది రక్తనాళాలు సడలించడానికి, యాంజియోటెన్సిన్ కన్వర్టింగ్ ఎంజైమ్ ను నిరోధిస్తుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉండడం వల్ల గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వెల్లుల్లి మనకు ఎంతో సహాయపడుతుంది. దీంతో గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా వెల్లుల్లి మనకు దోహదప డుతుంది. దీనిలో ఉండే శోథ నిరోధక లక్షణాలు వాపును, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.



దీంతో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల లక్షణాలు తగ్గడంతో పాటు వాటి ప్రమాదం కూడా తగ్గుతుంది.

### స్త్రీల సమస్యలకు..

వెల్లుల్లిలో ఫ్లేవనాయిడ్స్, సెలీనియం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ నుండి కణాలను రక్షిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. స్త్రీలల్లో ఈస్ట్రోజన్ స్థాయిలను పెంచడంలో కూడా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. ఇది ఎముకల సాంద్రతను నిర్వహించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఎముకల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల ఋతుక్రమం ఆగిన మహిళల్లో వచ్చే ఎముకల పగుళ్లు, బోలు ఎముకల వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే క్రీడాకారులు, ఆటలు ఎక్కువగా ఆడే వారు వెల్లుల్లిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది వ్యాయామం వల్ల కలిగే అలసటను తగ్గించి శారీరక ధృడత్వాన్ని, శక్తి స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# మహాజాతరకు మొక్కుల భారం

- మేడారంలో అమాంతం పెరిగిన యాట రేట్లు
- కొండెక్కి దిగిరానంటున్న 'కోడి'
- జాతర మొక్కులకు మేక, కోడి ప్రత్యేకత
- ధరలకు మేడారం భక్తుల విలవిల



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**



రెండేళ్లకోసారి కుంభమేళ తరహాలో వనంలో జరిగే వన దేవతల జాతర సామాన్యులకు భారమవుతుందని చెప్పకనే చెప్పచ్చు...జాతర మొక్కులు తీర్చుకోవాలంటే పెరిగిన ధరలను చూసి ఆందో ళన చెందాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి..ముఖ్యంగా మేకలు, కోళ్ల రేట్లు అమాంతం పెంచే శారు, దీంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవమైన మేడారం మహాజాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తులు ఎములాడ, కొండగట్టు, కొమురవెల్లి, ధర్మపురి జాతరలకు వెళ్లి మొక్కులు సమర్పించిన తరువాతే మేడారంలో జరిగే మహాజాతరకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. సమ్మక్క–సారలమ్మకు బంగారం (బెల్లం) మేకలు, కోళ్లు బలిచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. నెల రోజుల ముందే భక్తులు మహాజాతరలో మొక్కులు చెల్లించుకునేందుకు అమ్మవార్లకు లక్షలాదిగా మేకలు, కోళ్లు, గొర్రెలు కొనుగోలు చేసుకుంటారు. ఈ సారి యాటలు, నాటు కోళ్లకు రేట్లు భారీగా పెరగడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మేడారం జాతర సమయంలో రేట్లు రెండింతలు పెరిగిపోవడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. మహాజాతరకు ముందు బద్ది పోచమ్మ బోనం మెదలుకుని మేడారం మొక్కుల వరకు భక్తులకు మొక్కులు భారమవుతున్నాయి.

### చుక్కలు చూపిస్తున్న రేట్లు..!

మేడారం మహాజాతరలో ఆదివాసీల ఆరాధ్య దైవాలకు బలి ఇచ్చే మేక (యాటపోతు), నాటు కోడి (ఎదురు పిల్ల), కొబ్బరికాయ రేట్లు భక్తులకు చుక్కలు చూపిస్తున్నాయి. గ్రామాల్లో సమారు 10కిలోల మటన్ వచ్చే యాటపోతుకు రూ.12 వేల నుంచి రూ. 14వేల వరకు పలుకుతోంది. నాటు కోడి కిలోకు రూ. 550నుంచి 600 పైమాటే. ఒక్క కొబ్బరికాయలు రూ.35 నుంచి రూ. 40 వరకు పలుకుతోంది. చాలా మంది వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి మేక పోతు, పొట్టేళ్లను తెచ్చి అటవీ గ్రామాల్లో విక్రయిస్తున్నారు. మహాజాతరకు నాటు కోళ్లు, గొర్రె పోతు, మేక పోతులకు డిమాండ్ ఉన్నప్పటికీ భక్తులు మాత్రం వనదేవతల కటాక్షం కోసం ఖర్చులకు వెనకాడకుండా మొక్కులు చెల్లించుకుంటున్నారు.

### వెహికిల్ రెంట్లకు రెక్కలు..!

జాతరల సీజన్లో వెహికిల్ రెంట్లకు రెక్కలొచ్చాయి. ప్రతి రెండేళ్లకో సారి నిర్వహించే ఆదివాసీల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు వెహికిల్ రెంట్లు తడిసి మోపెడవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి మేడారం వెళ్లే భక్తులు ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, కొండగట్టు అంజన్న, కొమురవెల్లి మల్లన్న, ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి దివ్య క్షేత్రాలు వెళ్లి దైవదర్శనాలు చేసుకున్న అనంతరమే మేడారం సమ్మక్క– –సారలమ్మను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ జాతరలకు వెళ్లడానికి వెహికిల్ రెంట్లను యజమానులు అమాంతం పెంచడంతో భక్తులపై అద్దె భారం అధికంగా పడుతోంది. కారు, టాటా ఎస్, క్వాలీస్, టాటా సుమోలు వెళ్లేందుకు ఒక్కో కుటుంబం రూ.15 వేలల్లో వాహనాదారులకు చెల్లించాల్సి వస్తుంది. జాతరలో మొక్కుల ఖర్చులతో ఓ సామాన్యం కుటుంబానికి సుమారుగా రూ. 20 నుంచి రూ. 25 వేలు వరకు ఖర్చవుతోంది.

### డిమాండ్ పెరిగినా భలే గిరాకీ..!

దేవతలకు మొక్కులు చెల్లించేందుకు భక్తులకు కావల్సిన మేక పోతు, పొట్టేలు, నాటుకోళ్లు, కొబ్బరికాయలు భలే గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో కోళ్ళు, గొర్రెలు, మేకల భారీగా డిమాండ్ పెరిగింది. సీజన్ను దృష్టిలో పెట్టుకున్న వ్యాపారులు క్రమేపీ రేట్లను పెంచి అమ్ముతున్నారు. అయితే రేట్లు పెరినప్పటికీ తల్లులకు మొక్కులు సమర్పించేందుకు భక్తులు ఎంత రేటైనా పెట్టి కొనుగోలు చేస్తున్నారు. మేడారంకు జాతరకు ముందు భక్తులు వేముల వాడకు తప్పనిసరి వెళ్లాల్సి ఉండడంతో వెహికిల్ ఓనర్లు రెంట్లు రెండింతలు పెంచారు. దీంతో అటవీ గ్రామాల్లో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.



## మార్కెట్

# యూటర్న్ తీసుకుని సూచీలు రయ్ రయ్..

### గంటలో స్టాక్ మార్కెట్‌లో మారిన సీన్

అమెరికా టారిఫ్ భయాలు.. విదేశీ మదుపర్ల అమ్మకాలతో ఉదయం భారీ నష్టాల్లో మొదలైన సూచీలు.. అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నాయి. దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్.. 25,500 దిగువకు వెళ్లిన నిఫ్టీ.. మళ్లీ లాభాల బాట పట్టాయి. అదీ కేవలం గంట వ్యవధిలోనే. అంతలా మార్కెట్‌ను ప్రభావితం చేశారు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్. అంబాసిడర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. భారత్– అమెరికా కీలక భాగస్వాములని సెర్గియో వ్యాఖ్యానించారు. మిత్రులన్నాక అభిప్రాయ భేదాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 13న ఇరు దేశాల మధ్య తదుపరి దశ వాణిజ్య చర్చలు ఉంటాయని చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయి. దీంతోపాటు సిలికాన్ సరఫరా కోసం అమెరికా నేతృత్వంలో వ్యూహాత్మకంగా ఏర్పాటైన ప్యాక్స్‌సిలికాన్ కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొనడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. దీంతో ఐదు రోజుల వరుస నష్టాల నుంచి మార్కెట్‌లు గట్టెక్కాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి దాదాపు 1100 పాయింట్ల మేర రికవర్ అయ్యింది.

**సూచీల గమనం ఇలా..**

సెన్సెక్స్ ఉదయం 83,435.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,576.24) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,861.07 వద్ద కనిష్ఠాన్ని తాకింది. సెర్గియో గోర్ ప్రకటన తర్వాత లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 83,962.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 301.93 పాయింట్ల 83,878.17 వద్ద ముగిసింది. 25,473.40 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ.. ఇంట్రాడేలో 25,813.15 వద్ద గరిష్ఠానికి చేరుకుంది. చివరికి 106.95 పాయింట్ల లాభంతో 25,790.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్‌బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.02 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు రికార్డు స్థాయింలో 4,589 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

15న సెలవు: మహరాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌కు ఈ నెల 15వ తేదీన సెలవు రానుంది. ఈక్విటీ, డెరివేటివ్స్, కమొడిటీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని ప్రధాన స్టాక్ ఎక్స్చేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ వెల్లడించాయి.



### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.సోమవారం హైదరాబాదు నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సిఎస్ రామకృష్ణారావుతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య వీసీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఎన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరయ్యాయని, వాటి నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి అనే వివరాలను ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరయి ఇంకా వాటికి భూ కేటాయింపు జరగని నియోజకవర్గాల్లో కలెక్టర్లు చొరవ తీసుకొని వేగంగా భూమి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే శంకుస్థాపన పూర్తయిన జిల్లాల్లో నిర్మాణ పనులు వేగంగా కొనసాగించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అనేది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అంశమని, అన్ని వర్గాల



విద్యార్థులని సకల సౌకర్యాలతో ఒకచోట చదువుకునే విధంగా చేసిందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. కాబట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునే విధంగా నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వం వీటిని నిర్మాణం పూర్తి చేయాలని భావిస్తుందని, ఆ దిశగా పనులు ముందుకు తీసుకెళ్లాలన్నారు.ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో, సకల మౌలిక సదుపాయాలు ఉండేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనుల్ని జిల్లా కలెక్టర్లు నెలకొకసారి ప్రత్యక్షంగా పర్యటించి పరిశీలించాలని సూచించారు. వారానికి ఒకసారి ఆన్లైన్ ద్వారా పాఠశాలలో నిర్మాణ పనుల్ని సమీక్షించాలన్నారు. పనులు అత్యంత నాణ్యవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఈవో అబ్దుల్ ఘని, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

# భూ భారతిలో వచ్చిన దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించాలి

### రెవెన్యూ సదస్సు దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూసుకోవాలి

***రైస్ మిల్లుల అనుమతుల పై వివరాలు సేకరించి నివేదిక ఇవ్వండి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం***

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం) :**

భూ భారతిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తహశీల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష నిర్వహించారు.ఒక్కో మండలం వారిగా పెండింగ్ దరఖాస్తులపై వివరణ అడిగారు.భూభారతిలో 60 రోజులకు మించి తహసిల్దార్ లాగిన్ లో ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు.వారం రోజుల్లో తహసిల్దార్ లాగిన్ నుండి క్లియర్ చేయాలని ఆదేశించారు.ఇప్పటికే కలెక్టర్ లాగిన్ కు పంపించిన వాటిలో కొన్నింటికి ఫిజికల్ ఫైల్ పంపకపోవడంపై ప్రశ్నించారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్ దరఖాస్తులు 60 రోజుల వరకు తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఏముందని ప్రశ్నించారు. వారం రోజుల్లో తహసిల్దార్ లాగిన్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు సాధ్యమైనన్ని పరిష్కరించాలని, ఆర్డీఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్ లాగిన్ కు పంపాల్సినవి తగిన రికార్డులతో పంపించాలని ఆదేశించారు.




రెవెన్యూ సదస్సు సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయా మండలాల్లో ఉన్న రైస్ మిల్లుల పూర్తి వివరాలు సేకరించి నిర్ణిత ప్రొఫార్మాలో జిరాక్స్ ప్రతులు జత చేసి వారం రోజుల్లో నివేదిక పంపించాలని తహసీల్దార్లను ఆదేశించారు.జిల్లాలో ఎస్.ఐ.ఆర్ కు సంబంధించి మండలాల వారిగా ఓటరు ప్రోజెన్సీ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి బి.ఎల్ ఓ రోజుకు కనీసం 10 మ్యాపింగ్ లు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, అందరూ తహసీల్దార్లు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు

# మున్సిపాలిటీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం):**

జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం హైదరాబాదు నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు కలెక్టర్లు అంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. నేడు వార్డు వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ తుది జాబితా ప్రదర్శించడంతోపాటు, 16వ తేదీ నాడు పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ తుది జాబితాలను ప్రదర్శించాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించేలా అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. రిజర్వేషన్ కు సంబంధించి 2024లో నిర్వహించిన సామాజిక ఆర్థిక జనాభా సర్వే డేటా ఆధారంగా, మహిళలకు సంబంధించి 50% రిజర్వేషన్లను లాటరీ పద్ధతి ద్వారా ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 2011 సెన్సస్ ఆధారంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల్ని సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ వార్డుల వారీగా ఓటర్ తుది జాబితా ప్రదర్శించడం జరిగిందన్నారు. అనంతరం మునిసిపల్ కమీషనర్ లకు పుర ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తూ ఓటర్ జాబితాను అన్ని గుర్తింపు పొందిన పార్టీలకు సమర్పించి అక్విటెన్స్ తీసుకోవాలన్నారు. ఈరోజు ప్రదర్శించిన జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తే స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. అనంతరం 16వ తేదీన పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. ఓటర్ జాబితాలో చనిపోయిన వారి ఓట్లను, గ్రామీణ ఓట్లను జాగ్రత్తగా అన్ మ్యాప్ చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం మున్సిపల్ కమిషనర్లు ఎంపిక చేసుకున్న భవనాల్లో ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎంపిక చేసుకున్న భవనాలను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్షంగా వెళ్లి సందర్శించి అక్కడ సదుపాయాలను తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం);**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**వికారాబాద్, జనవరి 12(నినాదం):** యువశక్తికి నిలువుటద్దం స్వామి వివేకానంద నవభారత నిర్మాణంలో యువత పాత్రే కీలకం లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి అంటూ నినదించిన స్వామి వివేకానందుని జయంతి కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద పుట్టినరోజైన జనవరి 12ను ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. ఈ నేపథ్యంలో నే భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశమని ఈ శక్తిని సరైన దిశలో మళ్లించి, దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. వివేకానందుని బోధనలు కేవలం ఆధ్యాత్మికానికే పరిమితంకాదని క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించేలా ఉంటాయని చెప్పారు. మారుమూల గ్రామాల నుండి నగరాల వరకు ఉన్న యువత, ఆధునిక సాంకేతికతతో పాటు వివేకానందుని ఆశయాలను అందిపుచ్చుకున్నప్పుడే సుసంపన్నమైన భారత్ సాధ్యమవుతుందని అన్నారు. యువత తమలోని అంతర్గత శక్తిని నమ్మి, లక్ష్యం కోసం పోరాడితే అసాధ్యమైనది ఏదీ లేదని ఈ రోజు మనకు గుర్తుచేస్తుందని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో పట్టణాలలో ఉన్న స్వామి వివేకానందుని విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహాజ్యోతి పథకం లబ్ధిదారులకు లేఖల పంపిణీ



**కాప్రా, జనవరి 12 (నినాదం) :** 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహాజ్యోతి లబ్ధిదారులకు లేఖల పంపిణీ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చుతూ గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ పథకం అమలులో భాగంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మల్లాపూర్ డివిజన్ లో నెమలి అనిల్ కుమార్ 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించి జీరో బిల్ పొందిన ప్రజలకు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం అమలవడంతో,పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ ఖర్చు భారం గణనీయంగా తగ్గిందని ఈ సందర్భంగా మల్లాపూర్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ సుబ్బారావు, ఏడిఈ దశరథ, ఏఈ విజయ, కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి, కోయగూర బాలరాజ్ గౌడ్, ముజీబ్, శ్రీనివాస్, పర్వతాలు, సాయి, విద్యుత్ లైన్ మెన్లు పాల్గొన్నారు.

## వి ఎన్ రెడ్డి నగర్ కాలనీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్



**కాప్రా, జనవరి 12 (నినాదం) :**వి ఎన్ రెడ్డి నగర్ కాలనీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన స్టాండింగ్ కమిటీ సభ్యులు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శి వెంకట్రామ్ రెడ్డి, కనకరాజు గౌడ్, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్( ఏఎంసీ డైరెక్టర్ ) నాగిళ్ల బాల్ రెడ్డి, రంగారెడ్డి, రామచంద్రయ్య, నగేష్, రాంరెడ్డి, బాల్ రాజు, రవీంద్ర గౌడ్, శామ్ రావు, రవి, లక్ష్మణ్ సింగ్, వర ప్రసాద్, కృష్ణ మూర్తి, పరశ్రం, వెంకటరెడ్డి, భానునేత తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములను కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం

### భూములను అమ్మి ఖజానా నింపే ఆలోచన మా ప్రభుత్వానికి లేదు

### ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కూకట్‌పల్లి, జనవరి 12 (నినాదం) :** పేదల భూములను కాపాడడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లిలో నూతనంగా నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిరంతరం పేదవాడి సంక్షేమాన్ని కోరుకుంటుంది అన్నారు. భూములను అమ్మి ప్రభుత్వ ఖజానానింపడం తమ ధ్యేయం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. పేదవాళ్లు నివసించే ప్రాంతాలు, అసైన్మెంట్ భూములను సేకరించే క్రమంలో వారికి నష్టపరిహారంతో పాటు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని తెలిపారు. హౌటల్ రింగ్ రోడ్డు పరిధిలోని 39 రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు గాను 12 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కూకట్ పల్లిలో నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ శాఖతోపాటు, భూములకు సంబంధించిన అనేక అంశాలలో సంస్కరణలు తీసుకువచ్చి భూఆసాములకు, పేదవారికి భద్రత కలిపించే అనేక కార్యక్రమాలు తీసుకువచ్చామన్నారు. అవినీతిని ఉక్కుపాదంతో అణచివేసి అందరికీ న్యాయం జరిగే విధంగా చేస్తామన్నారు. హైదరాబాదులో సబ్ రిజిస్ట్రార్ భవనాలు నిర్మించడమే కాకుండా ఐదు సంవత్సరాల పాటు దాని నిర్వహణ బాధ్యతలు దాతలకే అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయాలలో మ్యారేజ్ హాల్స్ తో పాటు, బాలింతలు, రాజకీయ నాయకులు, పేదలకు సకల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం సమ్మక్క సారక్క జాతర కోసం అధునాతన పద్ధతిలో పునర్ నిర్మాణం చేయడం జరిగిందని, భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవాలని కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగవంతంగా సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు ఒకే చోట లభించేలా ఈ కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, నవీన్ కుమార్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

### డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్, జనవరి 12(నినాదం):** వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సోమవారం నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపాలిటీ లోని 32 వ వార్డు శివరాం నగర్ కాలనీ లో అనుచరులతో పర్యాటించారు. ఈ సందర్భంగా భాగంగా వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వివేకానంద గజయంతి సందర్భంగా ఈరోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది దాని పేరే ఇంటింటికి బి ఆర్ ఎస్ కార్యక్రమని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి ఏమేమి సంక్షేమ ఫలాలు అందడం జరిగిందని, ప్రతి వార్డులో అభివృద్ధి ఏ విధంగా జరిగిందని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఏ విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందనే విషయాలను తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఇంటింటికీ బి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటగా వికారాబాద్ మున్సిపాలిటీలి లోని 32వ వార్డు శివరాం నగర్ కాలనీలో పర్యటించడం జరిగిందని చెప్పారు. వార్డులో పరిశీలిస్తే చెత్త ఎక్కడికక్కడ కుప్పలు కుప్పలుగా నిండిపోయిందని అన్నారు. వార్డు ప్రజలను తెలుసుకుంటే ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న మమ్మల్ని కోపగించుకుంటున్నారే తప్పా చెత్త మాత్రం తీసుకుపోవడం లేదని చెబుతున్నారని స్థానికులు వాపోతున్నారని అన్నారు. వార్డు మురుగు నీరు తో నిండిపోయిందని, మంచి నీళ్ళు సరఫరా కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తాను అధికారంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీతో నేను కార్యక్రమం ద్వారా అన్ని శాఖల అధికారులను వెంట తీసుకుని, ప్రతి వార్డులో పర్యటించి, సమస్యలు తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. దొంగ హామీలు, అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు అడగడానికి మీ ముందుకి వస్తుందని తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కె సీ ఆర్ ప్రభుత్వంలో పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా పట్టణంలోని ప్రతి గల్లీలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడంతోపాటు వాకింగ్ ట్రాక్ లు మరియు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేశారని అన్నారు. ప్రస్తుతం అవన్నీ కూడా సరైన నిర్వహణ లేక మరుగున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. మీకు ఏ నాయకుడు అందుబాటులో ఉంటాడు, మీ సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందిస్తాడు అనే విషయాలను ప్రజలు దయచేసి ఆలోచించాలని కోరారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలో మున్సిపాలిటీకి సంబంధించిన ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించబోతున్నామని చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరు కాబోతున్నట్లు తెలిపారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

### నివాళులర్పించిన నెమలి అనిల్ కుమార్



**కాప్రా, జనవరి 12 (నినాదం) :** భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన మహోన్నత వ్యక్తి,యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద జయంతి వేడుకలు నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత,దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మల్లాపూర్ లోని యువతకు మరియు ప్రజలకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, హెచ్ .మహేష్ నాయక్, నిక్కీ గౌడ్, టిల్లు ముదిరాజ్, మల్లి యాదవ్, దాసరి సాయి, కాలనీ వాసులు రవీంద్ర, అంజి, యోగి, ఆరిఫ్, వినోద్ గౌడ్, మంజుల, శారదా, భారతి, తాజ్, రాజేష్, హరి, మల్లేష్, శివ, భాను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు



**కూకట్‌పల్లి, జనవరి 12 (నినాదం):** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో సోమవారం జోరుగా ఫిర్యాదులు అందాయి. ఆంజనేయనగర్ లోని ప్లాట్ నెంబర్ 172 అక్రమంగా నిర్మిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. అత్యధికంగా కెపిహెచ్బి 9వ పేజీలోని ప్లాట్ నెంబర్ 247 లో నిర్మిస్తున్న భవనంపై ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. వీటితోపాటు మరికొన్ని భవనాలపై కూడా ఫిర్యాదులు అందాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకుంటామని కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ గంగాధర్ తెలిపారు. అనుమతులు ఉన్నంతవరకే భవనాలు నిర్మించుకోవాలని, అంతకుమించి నిర్మాణం చేపడితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. నోటీసులు అందిన తర్వాత కూడా అదేవిధంగా నిర్మాణం చేపడితే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా భవన నిర్మాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నివేదికలు అందించాలని ఆదేశించారు.


## ఘనంగా మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డి జయంతి



**అల్వాల్, జనవరి 12 (నినాదం):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే పి జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా వెంకటాపురం లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆయన చేసిన బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని అన్నారు పేదల పెన్నిధి పి జె ఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతరెడ్డి, సీఎల్ యాదగిరి, సంజీవ్ కుమార్, కె సంజయ్ గౌడ్, సాయికుమార్, ఉదయ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జీవితం యువతకు ప్రేరణ

### మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జి హెచ్ ఎం సి 295 డివిజన్ భౌరంపేట్ లో సోమవారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇతర నేతలతో కలిసి హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు డివిజన్ నాయకులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, దేశభక్తిని నింపిన మహానుభావుడని. లేచి నిలబడండి, లక్ష్యాన్ని చేరే వరకు అగకండి అన్న ఆయన సందేశం నేటి యువతకు ఆదర్శం అన్నారు. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం కాదని వ్యక్తిత్వాన్ని నిర్మించేదని ఆయన బోధించారని వివరించారు.ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పి ఎ సి ఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు మిద్దెల యాదిరెడ్డి, కన్వర్జేషన్ రెడ్డి, పీసరి కృష్ణారెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, బి. కృష్ణారెడ్డి, కె. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు




**అల్వాల్, జనవరి 12( నినాదం):** మౌలాలి డివిజన్ భరత్ నగర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా శ్రీమతి మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి. మౌలాలి డివిజన్‌లలోని భారత్ నగర్ లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి శ్రీమతి మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి గారు హాజరయ్యారు.భరత్ నగర్ లో అన్నమ్మ గారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళల రంగవల్లికలను శ్రీమతి మమతా రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. చక్కటి రంగుల కలయికతో, సృజనాత్మకతను ప్రతిబింబించే ముగ్గులు వేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆడపడుచులకు బహుమతులు అందజేశారు. అనంతరం అందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, ఉష, అన్నమ్మ, సునందరావు, మదన్ మూర్తి ఆదినారాయణ సంతోష్ గుప్తా, కృష్ణ, దుర్గేష్ కిరణ్ స్వామి , చక్రి, రాణి, విజయ లక్ష్మి, స్వరూప, పర్వీన్ అలాగే స్థానిక కాలనీల వాసులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహదేవపూర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 277 మహాదేవపురం డివిజన్లోని పలు కాలనీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో ఉప కమిషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా మహాదేవపురం ,కైలాష్ హిల్స్, షిరిడి హిల్స్ ,మల్లారెడ్డి నగర్, రావి నారాయణ రెడ్డి నగర్ ,కమలమ్మ కాలనీ లకు సంబంధించిన మౌలిక వసతులైన అంతర్గత రహదారులు, వీధి దీపాల ఏర్పాటుపై ఈరోజు ప్రజావాణిలో అందించిన విడుదపత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిహెచ్ బుచ్చి రెడ్డి , ప్రసాద్ దుగ్యాల, తోఫిక్, ప్రభాకర్ రెడ్డి, దిలీప్ కుమార్, మధు, రాజారెడ్డి, శ్రీనివాస్, నరసింహమూర్తి, డివిజన్ కు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.


# సమస్య రహిత ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

### కార్పోరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, జనవరి 12( నినాదం) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ డివిజన్ చాకల్ బస్తి, పలు కాలనీలలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం. జలమండలి అధికారులు తో కాలిని వాసులతో కలిసి కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, చాకలి బస్తీలో పాదయాత్ర చేశారు. కాలిని వాసులు కార్పొరేటర్. కాలనీ సమస్యలు స్ట్రీట్ లైట్. కాలనీలో పార్క్, స్ట్రీట్ లైట్, సమస్యలను కార్పోరేటర్కు కాలనీవాసులు విన్నవించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి. జలమండలి అధికారులు తో కలిసి పర్యటించి ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి. వెంటనే సమస్యల పరిష్కారం జరిగిన చూడాలని అధికారులకు ఆదేశించారు. అలాగే పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణంలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో డివిజన్లో అత్యవసరమున్న చోట. నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. ఏ చిన్న సమస్య అయినా నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తానని. కాలనీలలో మౌలిక వసతులకు కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలలో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రతమ లక్ష్యం అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తానని. అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ చందు, గిరి, అరుణ్, లింగారెడ్డి, ప్రేమ్, సాజిత్ పాల్గొన్నారు.

# యువత తలుచుకుంటే దేశాన్ని మార్చవచ్చు






### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (జీడిమెట్ల), ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో నిర్వహించిన స్వామి వివేకానంద 163 వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 20వ రక్తదాన శిబిరంలో రక్తదాతలను ఎమ్మెల్యే అభినందించి సర్టిఫికెట్లను, మెమంటోలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తలుచుకుంటే దేశాన్ని మార్చవచ్చని వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద అని, స్వామి వివేకానంద చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడిచి దేశ ఐక్యత , సమగ్రతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, రాజిరెడ్డి, ఎల్లయ్య, సందీప్, ఆనంద్, రాజు, విజయ్, ఆంజనేయులు, కార్తీక్ గౌడ్, బాలు నేత, సతీష్ గట్టోజి, వరప్రసాద్, అల్లావుద్దీన్, సోను పాల్గొన్నారు.

# వాడవాడలా సంక్రాత్రి ముగ్గుల పోటీలు



**అల్వాల్, జనవరి 12 (నినాదం):** వాడవాడలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించుకున్నారు.ధర్మా రెడ్డి కాలనీ లో బీజేపీ నాయకురాలు కరుణశ్రీ ఆధ్వర్యంలో ధర్మా రెడ్డి కాలనీ లో నిర్వంచిన సంక్రాంతి ముగ్గుల పోటీల కు భారీగా కాలనీ మహిళామణులు ప్రజలు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథి గా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు మల్లా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, ప్రసన్న, మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, అనురాధ, దేవి, వీరేందర్,సుధ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు.సోమవారం తన చాంబర్‌లో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకం, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు, కార్మికుల లభ్యత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించే విధంగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సంబంధిత శాఖలు సమిష్టిగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, డిఆర్డీఏ బాలకృష్ణ, సహకార శాఖ అధికారి వాలియా నాయక్, ధాన్యం కొనుగోలు కేంద్రాల సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





## డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**మునుగోడు, జనవరి 12 (నినాదం):** మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని 90 మంది లబ్ధిదారులకు 2452000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం పంపిణీ చేశారు మునుగోడు మండల స్థానిక నాయకులు.. మునుగోడు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను తీసుకోవడం జరిగింది. ఆయా గ్రామాల లబ్ధిదారులకు స్థానిక మండల నాయకులతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచులు చెక్కులను అందజేశారు. ఓ వైపు అభివృద్ధి మరో వైపు తమ మాతృమూర్తి కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంత ఖర్చు తో సామాజిక కార్యక్రమాలు చేస్తూ, మునుగోడు నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్న మన రాజన్నకు త్వరలోనే మంత్రి పదవి రాబోతుందని మునుగోడు నియోజకవర్గానికి మంచి రోజులు వస్తున్నాయని అన్నారు నల్గొండ డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక స్టాఫ్ ని నియమించి సేవలందిస్తున్నారని, కరోనా కష్ట సమయంలో 7 కోట్ల రూపాయల నిత్యావసర సరుకుల పంపిణి చేసి నిరుపేదల ఆకలి తీర్చిన ఘనత రాజ్ గోపాల్ రెడ్డి ది అని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందుకున్న ప్రతి ఒక్కరు కూడా తమ చుట్టు ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ పై అవగాహన కల్పించాలని కోరారు...ఈ కార్యక్రమం లో, నల్గొండ డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మునుగోడు మండల ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి పట్టివేత

## 1.650కిలోల గంజాయి స్వాధీనం... ఇద్దరి అరెస్ట్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి 1.650కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నరేష్‌కు మార్ తెలిపారు. భూపాలపల్లి బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న మల్హార్ మండలం తాడిచర్లకు చెందిన కుంట శివ, భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన ఉర్సు దిలీప్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు ఉదయం అనుమానాస్పదంగా సంచరిస్తుండగా భూపాలపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, అనంతరం చేసిన తనిఖీలో వారి వద్ద నుండి 1650 గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం ప్రకారం ఇద్దరిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ఈ తరహా నేరాలపై సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

# బీసీలను విమర్శించలేదు



**మహదేవపూర్ జనవరి 12, (నినాదం):** ఆదివారం బీసీలే బీసీలను విమర్శించారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం బిసి సంఘ అధ్యక్షుడు సముద్రాల తిరుపతి చేసిన ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకుడు వార్డు మెంబర్ గడ్డం స్వామి తెలిపారు. సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు బీసీ నాయకులు మాట్లాడుతూ కొంతమంది బీసీ నాయకులు రామకృష్ణయ్యతో తమ నాయకుడైన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పట్ల అమర్యాదగా మాట్లాడించడం జరిగిందని, కేవలం తాము రామకృష్ణ య్య నే విమర్శించాం తప్పితే బీసీ కుల సంఘ నాయకులను బీసీ కులస్తులను విమర్శించలేదని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్తే పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అస్రార్, శేఖర్, రాజమౌళి, బిసి నాయకులు కడార్ల నాగరాజు, నెన్నెలా గట్టయ్య పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి




**దోర్నకల్/మరిపెడ జనవరి 12(నినాదం):** మేరా యువ భారత్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అండ్ స్పోర్ట్స్ అఫైర్స్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తేజావత్ గణేష్ నాయక్ నేషనల్ యూత్ కోఆర్డినేటర్, మరియు బ్లాక్ ఇన్చార్జ్ మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం కొట్య తండ, వాల్య తండ, గ్రామపంచాయతీలో స్వామి వివేకానంద బర్త్ అనివర్సరీ , నేషనల్ యూత్ డే సందర్భంగా రెండు గ్రామపంచాయతీలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలతో గౌరవించి,నేషనల్ యూత్ డే సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి,స్వామి వివేకానంద సారాంశంపై ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించి,పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం యువత అందరూ కలిసి ర్యాలీ లో పాల్గొనగలరు.భారతదేశ యువత అందరూ స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని. ఈ కార్యక్రమంలో రెండు గ్రామపంచాయతీలా సర్పంచులు, యువతి,యువత,ఆంగోత్ తావిరియా,తేజావత్ సుజాత, తేజవత రమాదేవి,గౌతమి,నాగ బాలాజీ,తదితరులు పాల్గొన్నారు..

## పారిశుధ్య నిర్వహణకు ప్రజా సహకారం అవసరం : డిఎల్ పిఓ



**కోదాడ,జనవరి 12(నినాదం):** పారిశుధ్య నిర్వహణకు ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకరించాలని డి ఎల్ పి ఓ పార్థసారథి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 17 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంలో అనంతగిరి మండలం ఖానాపురం ఆయన పర్యటించారు. శానిటేషన్ ప్రోగ్రాంలో తప్పనిసరిగా మండల వ్యాప్తంగా సర్పంచులతో పాటు వార్డు మెంబర్లు కూడా పాల్గొని కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయవలసిందిగా కోరారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పనులపై మండల అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంటు లాజర్, పంచాయతీ కార్యదర్శి అక్షయ తేజ ఉన్నారు.

# చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే ఎప్పటికైనా విజయం తథ్యం

## ఓడిపోయామని నిరాశ వద్దు – కాటారం డిఎస్పి సూర్యనారాయణ




**మహాదేవపూర్ జనవరి 12, (నినాదం):** క్రీడల్లోనైనా జీవితంలోనైనా ఓడిపోయామని నిరాశ చెంద వద్దని చిత్తశుద్ధితో మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తే విజయం తథ్యం అని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎం పి ఎల్ క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడిపోయామని నిరాశ కింద వద్దని మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తే జీవితంలోనైనా క్రీడల్లోనైనా విజయాలు సాధించవచ్చు అని సూచించారు. యువత చిత్తశుద్ధితో ప్రయత్నించి విజయాలను అందుకోవాలని నిరాశ నిస్పృహలకు లోనై మత్తు పదార్థాలకు బానిసకావద్దని ఆయన అన్నారు. ఒకసారి ఓడితే మరోసారి విజయం లభిస్తుందని ఓడిన ప్రతిసారి పాఠాలు నేర్చుకొని విజయం కోసం ప్రయత్నించాలి తప్ప చెడు మార్గాలకు బానిసగా వద్దని ఆయన వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు యువత సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపవద్దని హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా ఇతర వాహనాలు నడపకూడదని, ఏదైనా పని ఉండి పోలీస్ స్టేషన్ కు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించకుండా వస్తే పోలీస్ స్టేషన్ లోకి రానివ్వకూడదని పోలీసులకు సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనాలు నడిస్తే జరిగే నష్టాన్ని వారికి వివరించారు. మొబైల్ ఫోన్లో తెలియని లింకులు, ఓటీపీలు ఇతరులకు షేర్ చేసుకోకూడదని దాంతో సైబర్ క్రైమ్ జరుగుతుందని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు భయపడకూడదని ప్రమాదం జరిగిన వారిని గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో చేర్చితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి సువార్డులు అందజేస్తాయని పోలీసులు సాక్షాలుగా నిలబెడతారని భావించవద్దని సూచించారు.

**యువతమేలుకో-గమ్యాన్ని చేరుకో...**

యువత మేలుకో గమ్యాన్ని చేరుకో అన్న స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎం పి ఎల్ క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని దేశానికి యువత సహకారం ఎంతో అవసరమని నాడు స్వామి వివేకానంద తెలిపారని, యువతతోనే దేశ భవిష్యత్తు బంగారుమయంగా మారుతుందని అన్నారు. స్వామి వివేకానంద జయంతి రోజునే పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమం జరగడం ఇది యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో సైతం ముందున్నారని ఆయన సూచించారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువతను మేల్కొల్పడానికి సన్మార్గంలో నడపడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని క్రీడలు నిర్వహించడానికి భూపాలపల్లి ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ తమకు ఎంతగానో ప్రోత్సాహాన్ని అందించారని తెలిపారు.అనంతరం ఎంపీ ఎల్ క్రికెట్ టోర్నీలో మొదటి బహుమతి మహదేవపూర్ హిందుస్థాన్ టీం కు 20000, డ్రీం11 అంబటిపల్లి 10000 రూపాయలు నగదు బహుమతులతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమెంటోలు , మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు మిత్రులు సాఫ్ట్ వేర్ ఉద్యోగి వినోద్ , అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న నరేష్ ప్రసాద్ లు మహాదేవపూర్ మండల గ్రామ పంచాయతీ లోని క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను సహాయ సహకారాలు అందజేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హసీనాబాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, మహాదేవపూర్, పలిమెల ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్, రమేష్ తోపాటు పలువురు క్రీడాకారులు, ప్రేక్షకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారంలోకి రారని తెలిసి అడ్డగోలుగా దోపిడి

## కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, జనవరి 12(నినాదం):** ఇక అధికారంలోకి రారని తెలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోలుగా దోచుకుంటున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఘాటుగా విమర్శించారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కోదాడ మండల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్ల సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లయ్య యా దవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ కాలయాపన తప్ప ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రం బాగుందని ప్రజలు భావిస్తున్నారని, అదే తీర్పును ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్పష్టంగా ఇచ్చారని అన్నారు. సమస్యలపై ప్రశ్నించిన వారిపై పోలీసులను ప్రయోగిస్తూ లాఠీలతో సమాధానం చెప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ రాజ్యం, పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు సహా అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కనీసం యూరియా కూడా సకాలంలో అందించలేకపోతున్నారని, రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ నాయకులు యూరియా ను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ తమ ఆదాయంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు.గాలి మోటార్లలో తిరుగుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పు కునే ఉత్తమ్ దంపతులకు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎప్పుడూ వందల కోట్ల అభివృద్ధి చేశామని చెప్పే వారి మాటలు ఉత్తుత్తి మాటలేనని అన్నారు. వారు చేసిన మోసాలకు ప్రతిఫలంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు మెజారిటీ స్థానాలు అప్పజెప్పి గట్టిగా బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.రాజకీయ జీవితంలో గెలుపోటములు సహజమని, ఓటమికి కృంగిపోవద్దని, ఓటములు లేకుండా విజయాలు సాధ్యం కాదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## బిఆర్ఎస్ లో చేరిన కీలకనేత



**నర్సంపేట జనవరి 12 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్, ఖానాపురం మాజీ సొసైటీ చైర్మన్ ,మాజీ ఎంపీపీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రధాన అనుచరుడు, నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నేతల్లో ఒకరిగా పేరుపొందిన రవీందర్ రావు పార్టీ అధికారంలో లేనప్పుడు కూడ ప్రజల తో మమేకమై కార్యకర్తలకు అండగా ఉన్నాడు. 26ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీ లో నియోజకవర్గంలో తనదైన శైలీలో చురుకుగా పని చేసి తనదైన ముద్ర వేసుకున్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ మార్పులు చోటు చేసుకోవడం స్థానికంగా కొంత గందరగోళ పరిస్థితికి కారణం అవుతుంది.

**హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ సర్కార్ : మాజీ ఎమ్మెల్యే పెద్ది**

అధికార కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రస్థుత ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల స్వార్ధ రాజకీయాలతో ప్రజలు పూర్తిగా విసుగు చెందారన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నవన్నారు. రైతులను, మహిళలను, యువకులను, విద్యార్థులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో నేను శాసన సభ్యునిగా శాంతి,సంక్షేమం ,అభివృద్ధితో నర్సంపేట నియోజకవర్గంను ముందు వరుసలో నిలిపానన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించానన్నారు.స్వల్ప కాలంలోనే ప్రజలలో మార్పు మొదలైనది. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ మాజీ చైర్మెన్ గుగులోత్ రామస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , మునిగాల వెంకటరెడ్డి , రాయిడి రవీందర్ రెడ్డి , నల్ల మనోహార్ రెడ్డి, నాగెల్లి వెంకటనారయణ ,గోనె యువరాజ్ , బూర సుమన్ , మారబోయిన రాములు ,జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు,పట్టణ పార్టీ బాధ్యులు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద సూక్తులు

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు



**మహాదేవపూర్ జనవరి 12, (నినాదం):** స్వామి వివేకానంద సూక్తులు యువతకి స్ఫూర్తి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మహాదేవపూర్ బస్టాండ్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని, వివేకానంద సూక్తులు యువత పాటిస్తే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని సూచించారు. అనంతరం సీనియర్ నాయకుడు ఎనమండ్ర వామన్ రావుకు పలువురు శాలువాతో సన్మానించారు.నెహ్రూ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఆన్కారి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హసీనాబాను, సీఐ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, మాజీ ఎంపీపీ రాణి బాయి, వరప్రసాద్ , జాడి గట్టయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పనులలో అలసత్వం వహించవద్దు..

## అనంతగిరి ఎంపీడీవో హరిసింగ్ నాయక్



**కోదాడ, జనవరి 12 (నినాదం):** పారిశుద్ధ్యం పనులలో పంచాయతీ కార్యదర్శులు అలసత్వం వహించవద్దని అనంతగిరి ఎంపీడీవో హరి సింగ్ నాయక్ అన్నారు. స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం ఖానాపురంలో జరుగుతున్న పనులను ఆయన పరివేక్షించారు. రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలని సూచించారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్యం పనులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంటు లాజర్, పంచాయతీ కార్యదర్శి అక్షయ తేజ, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, వార్డు మెంబర్ శీలం శ్రావణి నాగేంద్రబాబు ఉన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**కోదాడ, జనవరి 12 ( నినాదం):** ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కోదాడ రూరల్ ఏఎస్ఐ మల్లయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని కొమరబండ వై జంక్షన్లోని మారుతి సుజుకి షోరూం ప్రాంతంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోవద్దని మీ వ్యక్తిగత సమాచారం బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఏటీఎం పిన్ సి వి వి తెలపవద్దని, మిమ్మలను వ్యక్తిగత సమాచారం అడిగినట్లయితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉపేందర్ రెడ్డి, సరిత శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల తుది జాబితా విడుదల



**కోదాడ,జనవరి12(నినాదం):** పురపాలక సంఘం రెండో సాధారణ ఎన్నికలలో భాగంగా కోదాడ పట్టణంలోని 35 వార్డుల తుది జాబితాను సోమవారం విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. అక్టోబర్ 2025 నాటి జాబితా ప్రకారం, 35 వార్డుల వారిగా వివరాలు సేకరించి, రాజకీయ పార్టీల నుండి వచ్చిన అభ్యంతరాలు పరిశీలన అనంతరం జాబితాను ఖరారు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. తుది కాపీలను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్, జూనియర్ అకౌంటెంట్ శారద, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి లక్ష్మి , రెవిన్యూ అధికారి అనిత, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ సంబంధిత అధికారులు ఉన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 12 (నినాదం):**
స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని బి.జె.పి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అమర్ చంద్ కళ్యాణ మండపంలో స్వామి వివేకానందునికి ఘనంగా నివాళులర్పించారు.బి.జె.పి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ, యువతకు స్ఫూర్తి ప్రదాత,భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన మహోన్నత మైన వ్యక్తి స్వామి వివేకానంద అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, వొళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పోగుల రాజు, మోసంపల్లి శ్రీధర్, ముంజ రాజేంద్ర ప్రసాద్, గాదాసి సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, శిలారపు మహేష్, మధుకరన్, కుక్క అంజి, సాయి పలువురు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీపీ

**గోదావరిఖని, జనవరి 12 (నినాదం):**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవ స్థను ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలి పారు. ఈ క్రమంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించ



డంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాం తాల్లో గుర్తించిన కీలక ప్రదేశాల్లో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు.పేకాట, కోడి పందేలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సం బంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు తెలియజేయాలని సీపీ ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

## మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం కేటాయిస్తా

### డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ సభ్యులకు హామీ ఇచ్చిన మంత్రి

**మంథని టౌన్ జనవరి 12 (నినాదం):**
మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం, నిధులు మంజూరు చేయిస్తానని రాష్ట్ర ఐటీ, పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్ది దుద్ది దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం మంథనిలో పర్యటిస్తున్న మంత్రిని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో సాను కూలంగా స్పందించిన మంత్రి మంథని ఆర్డీవోను పిలిచి మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం కేటాయించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు జబ్బర్ ఖాన్, సహాయ



కార్యదర్శి మాదర బోయిన కిషన్ తో పాటు సభ్యులు మహావాది సతీష్ కుమార్, చేరాల రవీందర్, మాటేటి కుమార్, రామడుగు సాయి శ్రీనివాస్, నాగలి రాజబాబు, మంథని లక్ష్మణ్, పిఎస్ అశోకన్, ఏగోలపు సంతోష్, అరిగిల్లి నారాయణ, నాంపల్లి శ్రీనివాస్, సదవల్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, వాసు, వేణు, రాము, శంకర్, సందీప్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

# విద్యాసంస్థల నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క
- మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**నిర్మల్ ప్రతినిధి, జనవరి 12.(నినాదం):**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణా లను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్ప నిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అంతకు ముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. తగినంత సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. విసి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోదాలవారీగా ఎన్నికల సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి12 (నినాదం):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను జిల్లా అద నపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. స్వీకరిం చిన అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరి ష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా వాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నాడు 'జై తెలంగాణ–జై కేసీఆర్' ముగ్గులు వేయాలి

*- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు*

*- తెలంగాణ సంస్కృతి కాపాడింది కేసీఆర్ పాలనే : కోరుకంటి చందర్*

**గోదావరిఖని, జనవరి 12 (నినాదం):**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేసిన ఘనత తొలి సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మహిళలను కంటికి రెప్పలా చూసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాబోయే కాలంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటి ముందు 'జై తెలంగాణ, జై కేసీఆర్' అంటూ ముగ్గులు వేయాలని మహిళలకు పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని పట్టణం జీఎం కాలనీ మైదానంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మహిళా సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని, బతుకమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలతో ఆడబిడ్డలకు భరోసా కల్పించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర కీలక



మని గుర్తు చేశారు.అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో కౌశిక హరి, మూల విజయ రెడ్డి, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణి, జనగామ కవిత, సరోజిని, నారాయణదాసు మారుతి, వడ్డెపల్లి శంకర్, అచ్చే వేణు, జక్కుల తిరుపతి,నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, నూతి తిరుపతి, రంగ జ్యోతి, భాను ప్రసాద్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ,కిరన్ జీ,నిమ్మరాజుల సాగర్,గుర్రం పద్మ పాల్గొన్నారు.

## వార్డుల వారిగా ఓటర్ల తుది జాబితా విడుదల

**- మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**వార్డుల వారిగా అభ్యంతరాలు 35 - పరిష్కరించనవి.. 14.. - రద్దు అయినవి.. .21**




**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం):**
ముసాయిదా ఓటర్ జాబితా లోపాలను క్షుణ్ణంగా పరిశీలించి వార్డుల వారిగా తుది ఓటర్ జాబితా నుమున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ సి బ్బందితో కలిసి ప్రద ర్శించారు. సోమవారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాల యంలో తుది జాబితా విడుదల చేసిన అనంత రం ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల సంబంధించి కీలకమైన ఓటర్ జాబితా తయారీ ప్రక్రియ ముగిసిందని, వార్డుల వారీగా జాబితాను ప్రకటించామని అన్నారు. ఇటీవల విడుదల చేసి న ముసాయిదా ఓటర్ జాబితా తప్పుల తడకగా ఉండడంతో 34 అభ్యంతరాలు వచ్చాయని, అం దులో 14 అభ్యంతరాలు పరిష్కరించామని అ న్నారు.21 అభ్యంత రాలురద్దయినవని పేర్కొన్నా రు. ఈనెల 16న పోలింగ్ స్టేషన్లో వారిగా జాబితా ను ప్రచురించుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ అలీముద్దీన్, ఏఈ రాజకు మార్, సి ఓ స్వరూప తో పాటు మున్సిపల్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ తుది ఓటరు జాబితా విడుదల



**గోదావరిఖని, జనవరి 12 (నినాదం):**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ తుది ఓటరు జాబితాను సోమవారం విడుదల చేశారు. అదనపు కలెక్టర్ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో 60 డివిజన్లలో మొత్తం 1,83,049 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 91,441, మహిళలు 91,578, ఇతరులు 30 మంది ఉన్నట్లు అధికారులు జాబితాను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, ఆర్ఓ ఆంజనేయులు, ఆర్ఐలు శంకర్ రావు, ఖాజా, టీపిబీ ఓలు హిమజ, సింధూజ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా నామని రాజిరెడ్డి, కోదాటి సాయికిరణ్

**సుల్తానాబాద్, జనవరి 12(నినాదం):**
సుల్తానాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షు డిగా నామని రాజిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఏరుకొండ స్రవంతి రమేష్ ,అబ్బోజు కవిత బ్రహ్మచారి ప్రధాన కార్యదర్శి గా కోదాటి సాయికిరణ్ సహాయ కార్య దర్శి ఉప్పు లక్ష్మి క్యాషియర్ గా జూపల్లి తిరుమ లరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అన్న య్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దన్ నాయక్ దామోదర్ రావు, సా యిరి మహేందర్ ,శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాము లు, మండ లంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



## మా తలరాతలు మారాలంటే ఎన్ని తరాలు మారాలే

- వందేళ్ల క్రితం ఎలా బాధపడ్డరో అలాగే బాధపడతున్నం
- మూడేళ్లుగా మమ్మల్ని తిట్టేది బ్రాహ్మణ సంఘానికి కనబడుతలేదా
- సోషల్ మీడయా పోస్టులపై రాష్ట్ర డీజీపీ..సీపీలకు ఫిర్యాదు చేశా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని జనవరి 12 (నినాదం):**
బ్రిటిష్ పాలన కంటే ఎక్కువగా నడుస్తున్న ఈ రాచరికపు పాలనలో మా తలరాతలు మారాలంటే ఎన్ని తరాలు మారాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. సోమవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గత మూడేళ్లుగా తన కుటుంబం పై సోషల్ మీడియాలో దుర్భాషలాడుతూ పెట్టిన పోస్టులపై రాష్ట్ర డీజీపీ, సీపీ, ఎస్పీలకు ఫిర్యాదు చేసి నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు జ్యోతిరావుపూలే బ్రాహ్మణ పాలనతో ఎలాంటి ఇబ్బందులు పడ్డారో ప్రస్తుతం తాము అదేరీతిలో ఇబ్బంది లను ఎదుర్కొంటున్నామని, వందేళ్లనాటి కాలం మళ్లీ పున రావృతం అవుతోందన్నారు. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ వచ్చిన రెండేళ్లతో పాటు అంతకు ముందు ఏడాదిగా తమ తన భార్య, కూతురుతో పాటు తనపై సోషల్ మీడియా వేదికగా దుర్భాషలాడుతున్నారని అన్నారు. పన్నూరోడు రాస్తే అడవిశ్రీరాంపూరోడు పోస్టులు పెడుతూ తమ కుటుం బాన్ని తిడుతున్నారని ఆయన అన్నారు. తాను ఆనాడు బీసీ సామాజికవర్గం నుంచి ఎదిగిన బిడ్డగా చట్టం చూసుకుం టుందని ఓపిక పట్టానని, కానీ రోజురోజుకు వారి ఆగడాలు మితిమీరుతున్నాయని అన్నారు. మా వాళ్ల మీదకు గొడవ కు పోవడం లేదన్నారు. కానీ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ను ప్రజల పక్షాన ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా తిట్టిపించడం ఎంతవరకు సమంజసమన్నారు. తాము దుద్ద ళ్ల కుటుంబాన్ని తిడితే హైదరాబాద్‌లోని షోకాల్డ్ బ్రాహ్మణ సంఘం స్పందించి హైదరాబాద్ సోషల్ మీడియా గ్రూపు ల్లో తనపై పోస్టులు పెడుతున్నారని, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు స్పందించాలని, తనను దూరం పెట్టాలంటూ పోస్టులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తనను, తన కుటుంబాన్ని మూడేళ్లుగా తిడుతూ పెడుతున్న పోస్టులు బ్రాహ్మణ సంఘానికి కనబడటం లేదా అని ఆయన ప్రశ్నిం



చారు. తాను ఏనాడు బ్రాహ్మణులను కించపర్చలేదని, ప్రజల ఓట్లతోగెలిచిన ప్రజాప్రతినిధిని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్నానని ఆయన అన్నారు.చిత్తశుద్ధి ఉంటే వాటికి సమాధానం చెప్పాలే కానీ తన సామాజికవర్గ వాళ్లతో తిట్టిస్తున్న తీరుపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. తమతో ఎంతో మంది బ్రాహ్మణ సామాజిక వర్గ నాయకులు కలిసి పని చేస్తున్నారని, హైదరాబాద్ కేంద్రంగా మమ్మల్ని భయపెట్టాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే భయపడనని, ఈ ప్రాంత ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు దుద్దిళ్ల శ్రీధర్ మెడలు వంచే వరకు పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇప్పటి కైనా బ్రాహ్మణ సంఘం నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ను కంట్రోల్ చేయాలని, లేదంటే మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.తనను, తన కుటుంబంపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై రాష్ట్ర డీజీపీ, సీపీ, ఎస్పీలకు రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని, మంథని నియోజకవర్గ వర్గంలో అశాంతిని నెలకొల్పేందుకు దుద్దిళ్ల శ్రీధర్ ప్రయత్నం చేస్తు న్నాడని, ఏ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రి పదవిలో కొనసాగుతున్నాడో ఆ రాజ్యాంగానికి తూట్లు పొడిచి అశాంతికి కారణమవుతున్నాడని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### అంగరంగ వైభవంగా గోదాదేవి

## శ్రీ రంగనాయకుల స్వామి కళ్యాణం

**హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు - ఆలయ చైర్మన్ పల్ల మురళీధర్**

**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం):**



అంగరంగ వైభవంగా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయ ఆవరణలో సో మవారం గోదా దేవి శ్రీ రంగనాయకుల స్వామి క ళ్యాణ మహోత్సవం కన్నుల పండవగా నిర్వహిం చామని ఆలయ చైర్మన్ పల్ల మురళీధర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మునుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమి షనర్ తిప్పరాజు రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కళ్యాణ వే దుకల్లో ఆలయ చైర్మన్ దంపతులు పల్ల సదాలక్ష్మి మురళీధర్, పల్ల లత వాసు (శ్రీనివాస్), బిరుదు సమత కృష్ణ, ముత్యాల శ్రీదేవి రవీందర్, పాత మ ల్లేశ్వరి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారా యణ, పూసల లక్ష్మీనారాయణ దేవాలయ చైర్మన్ పురం హరి కిషన్ రావు,తోపాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమా న్ని నిర్వహించారు.



## వివేకానంద 163వ జయంతి వేడుకలు




**గోదావరిఖని, జనవరి 12 (నినాదం):**
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని హిందూ వాహిని ఆధ్వర్యంలో 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ కాలనీ నుంచి మేడిపల్లి సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వివేకానంద ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం స్థానికులకు పండ్ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. సమాజంలో మంచి మార్పు రావాలంటే యువత సక్రమ మార్గంలో నడవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని స్టేట్ ప్రెసిడెంట్ కాంతాల సంతోష్, మంతిని శివ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోలివాడ శ్రీకాంత్ కార్యకర్తలు చందనగిరి శివ,ఈదునూరి వెంకటేష్,అరెందల రవీందర్,మీసాల సాయి,వర్షిత్,కుమ్మరి సురేష్,మహేష్ మరియు బిజెపి నాయకులు సోమారపు అరుణ్ –లావణ్య,మిట్టపల్లి సతీష్ కుమార్,సిలివేరి అంజి, ఈదునూరి చిరంజీవి,లంక వినోద్,ఈదునూరి శ్రీకాంత్,మిట్ట పెల్లి రవి,ఆద్లూరి నవీన్,బాధవత్ రాహుల్,కు మార్, ఈదునూరి,శ్రీకాంత్,హరికృష్ణ,రేగొండ సంతోష్,గాండ్ల శివకుమార్,పల్లికొండ శ్రీకాంత్,సంపత్,కేశవ్,మందపల్లి శ్రీకాంత్,తోట రవి,పశుల సందీప్ యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**-యువతకు శాశ్వత స్ఫూర్తి - జాతీయ యువజన అవార్డు గ్రహీత ఈదునూరి శంకర్**

**గోదావరిఖని, జనవరి 12 (నినాదం):**
స్వామి వివేకానంద జయంతి భారత యువతను కార్యాచరణ వైపు నడిపించే శాశ్వత స్ఫూర్తిదా యక దినమని జాతీయ యువజన అవార్డు గ్రహీత ఈదునూరి శంకర్ అన్నారు. గోదావరి ఖని మార్కండేయ కాలనీలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశ ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక చైతన్యానికి దిశానిర్దేశం చేసిన మహానుభావుడు స్వామి వివే కానందని కొనియాడారు. యువతే దేశ భవిష్యత్తు



అని విశ్వసించిన ఆయన, యువతలో ఆత్మవి శ్వాసం, ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందిం చాల్సిన అవసరాన్ని తన బోధనల ద్వారా స్పష్టంగా తెలియజేశారని అన్నారు.ఈ కార్యక్ర మంలో యువ మిత్ర సేవా సమితి నాయకులు ఎలకంటి సుధీర్, పొడిశెట్టి సంపత్, గాజుల స్వామి, బుద్దే గోవర్ధన్, ఆడిచర్ల సదానందం తది తరులు పాల్గొన్నారు.

## జిల్లాలకు బీ.సీ.మహనీయుల పేర్లు పెట్టాలి

**పెద్దపల్లి బీసీ జే.ఏ.సీ వైస్ చైర్మెన్ కొండి సతీష్ డిమాండ్**

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 12 (నినాదం)**
రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం బీ.సీ మహనీయుల పేర్లను జిల్లాలకు పెట్టాలని పెద్దపల్లి బీ.సీ జే.ఏ.సీ వైస్ చైర్మెన్ కొండి సతీష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా చేసిన జిల్లాలను సరిదిద్ది పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్వ్య స్థీకరణ చేయాలనుకోవడం శుభపరిణామం అన్నారు.ఐతే జిల్లాలకు కేవలం అగ్రకుల నేతల పేర్ల పెట్టి చేతులు దులుపుకోవద్దని,బీ.సీ.ల అభ్యున్నతి కోసం కృషి చేసిన బీ.సీ మహనీయులు ఎందరో ఉన్నారని, వారి పేర్లను జిల్లాలకు పెట్టాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ,సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ లాంటి నేతల పేర్లు పెట్టకపోతే బీసీలందరిని ఏకతాటి పైకి తీసుకొచ్చి బీ.సీ ఉద్యమం బలోపేతం చేస్తామని తెలిపారు

# జనామోదమైన కథనాలకు ప్రతీక నినాదం

## నికార్సైన జర్నలిజానికి చిరునామా నినాదం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, డిఎస్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు

**జవహర్ నగర్, జనవరి 12 (నినాదం):**

నికార్సైన జర్నలిజానికి చిరునామాగా నినాదం పత్రిక నిలుస్తుందని, జనామోదమైన కథనాలకు, రచనలకు వ్యాసాలకు నినాదమే ఒక జనామోదం లాగా పరిగణించబడుతుందని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతలు నిర్వహించుకుంటూ పోతూ సమ సమాజ స్థాపన, సాంఘిక అభివృద్ధి పేదల పట్ల ప్రేమ, దేశాభివృద్ధికి ఎనలేని కృషి పట్టుదల తదితర సులక్షణాలను కలిగి ఉండాలని తెలిపారు. నికార్సైన జర్నలిజానికి చిరునామాగా మారిన నినాదం పత్రిక 2026 క్యాలెండర్ ను నాచారం ఫైర్ విక్టింగ్ కాలనీ లోని స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం పరిధిలో జవహర్ నగర్ పుర ప్రముఖులు సీనియర్ నాయకుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సమస్య సందర్భం ఏదైనా అందులో వాస్తవాలు తెలియాలంటే ప్రతి ఒక్కరూ పత్రికలు చదవాలని పత్రికలలోని కథనాలు వార్త, వార్త శైలి సంఘటనలు వార్తలోని భాష, స్థానికులు మాట్లాడే యాస తదితర విషయాలు, పత్రికల్లో పొందుపరిచి, స్థానికులకు అర్థమయ్యే భాషల్లో వివరించాలని తెలిపారు.



ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కారం అయ్యేంతవరకు పత్రికలు, విలేకరులు కృషి చేయాలని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాసి ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల మధ్య ప్రజల కోసం కృషి చేసే పత్రికల కృషిని వెలకట్టలేమన్నారు. అనంతరం డిఎస్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వార్తల విషయంలో విలేకరులు వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్ని ప్రధాన పత్రికలతో పాటు పోటీ పడుతూ నినాదం ముందుకు సాగుతుందడం శుభసూచకమన్నారు. ప్రజలు సైతం నినాదం అందిస్తున్న కథనాలకు నీరాజనాలు పడుతూ అభినందనలు తెలుపుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత అభివృద్ధి దశలో ప్రయాణించి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా నినాదం పత్రికా టీం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సీనియర్ నాయకులు వెంకట్ నరసయ్య, మూల సోమయ్య గౌడ్, బొల్ల పద్మారావు, నాగేష్ రజక, శేఖర్ గుప్తా, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జ్ నరేష్, గజ్జెల రామచందర్, సీనియర్ జర్నలిస్టులు పందిరి శ్రీనివాసులు, మహంకాళి బిక్షపతి, దినేష్, నరసింహ, తూటి శ్రీనివాసు, లక్ష్మణ్, మధు గౌడ్, సత్యనారాయణ, పంబోజు గంగాధర్, శ్రీధర్, గౌరీ శంకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**రంగారెడ్డి బ్యూరో, జనవరి 12 (నినాదం):**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పై సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఎలక్టోరల్ వార్డుల వారీగా ఫైనల్ పబ్లికేషన్ ప్రకటించిన నేపథ్యంలో మిగిలిన ప్రక్రియ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రస్తుతం 79 నియోజకవర్గాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఒకే చోట నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాస నిర్మాణం, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా, సైన్స్ ఫెయిర్స్ లో ప్రతిభ చాటేలా, క్రీడా, తదితర రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోనే ఈ పాఠశాలలను ప్రారంభించేలా భవనాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ పాఠశాలల నిర్మాణంపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ఉండాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు 6 యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు అయ్యాయని, అందులో మూడు పాఠశాలల నిర్మాణం చేపట్టడం జరిగినదని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఇప్పటికే టెండర్ పూర్తయిందని వివరించారు. మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఫైనల్ ఎలక్టోరల్ జాబితా పబ్లికేషన్ పూర్తిచేసి, ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె.శ్రీనివాస్, డిపిఓ సురేష్ మోహన్, పిడి మెప్మా వెంకట సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 12(నినాదం)**

వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాం తి ముగ్గుల పోటీలు జరిగాయని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి సతీసమేతంగా, సోమవారం ఏదులాపురంలోని సాయి ప్రభాత్ నగర్ లో నిర్వహించిన సంక్రాంతి రంగోలి పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమ తులను ఖమ్మం ఎంపీ రామస హాయం రఘురాం రెడ్డి తో కలిసి ప్రధానం చేశారు.ఈ సంద ర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా సిరిసంప దలతో, అష్ట ఐశ్వర్యాలతో ప్రజలు నవ్వుతూ సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో 840 మంది మహిళలు పాల్గొన్నారని, ప్రతి ముగ్గు ఒకటికి మించి ఒకటి అద్భుతంగా ఉన్నాయని మంత్రి ప్రశంసించారు. రోడ్డు భద్రత, ఆడపిల్లల రక్షణ, రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అందరికీ తెలియజేసేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే మహిళలకు చాలా సంతోషం కలుగుతుందని అన్నారు. ముగ్గుల పోటీ కార్యక్రమానికి జడ్జిలుగా వ్యవహరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నిస్వార్థంగా ముగ్గుల పోటీలలో విజేతలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ... అనేక ఆలోచ నలతో ముగ్గుల పోటీల్లో మహిళ లు ముగ్గులు వేసారని, సేవ్ ది గర్ల్ చైల్డ్, త్రాగి వాహనాలు నడపరాదు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, దేశ ఆర్మీ మొదలగు వైవిధ్యమైన కాన్సెప్ట్ లతో ముగ్గు లు వేసిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మద్దు లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరి నాథ బాబు, ఏదులాపురం మున సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, తహసీ ల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా మార్చగానే సరిపోదు.. ఆలోచన మారాలి

## ఐదేళ్లలో 16 మంది కమిషనర్లు మారడం దేశ చరిత్రలో లేదు: మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి జనవరి 12 నినాదం**

గడిచిన ఐదేళ్లలో జగిత్యాల మున్సిపాలిటీ 16 మంది మున్సిపల్ కమిషనర్లను మార్చారని ఇందులో ఎనిమిది మంది జైలు పాలు కావడం దేశ చరిత్రలోనే లేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా భవన్లో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలన అధికారుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకర మన్నారుజగిత్యాలలో నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా చేపట్టడం. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి..అవకాశం ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనుమతులకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాల పై చర్యలు చేపట్టడం మునిసిపల్ అధికారుల బాధ్యతనా.. కాదా అని ప్రశ్నించారు.మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టేందుకు కోర్టు మున్సిపల్ అధికారులకు సూచించినా చర్యలు లేవు. అన్నారుసెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన బాధ్యతమున్సిపల్ అధికారులకు ఉందా లేదా. ప్రశ్నించారుఅక్టోబర్ 14న కలెక్టర్ కు లేఖా రాయడంతో29 నవంబర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన..అనుమతులకు భిన్నంగా నిర్మించిన మున్సిపాలిటీ అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు సీ ఏం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారన్నారు ప్రభుత్వం మారిన తర్వాత కూడా మార్పు రాకపోవడంతో



అధికారుల బాధ్యతరాహిత్యం ప్రభావం ప్రభుత్వం పై పడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ కింద జగిత్యాల పట్టణానికి నిధులు మంజూరు చేసిందన్నారు ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి కి వెళ్ళే 60 ఫీట్ల రోడ్డుకు కనీసం 60 మార్కింగ్ కూడా ఇవ్వలేదన్నారు ధర్మ సముద్రం నుండి వచ్చే నీరు ఓవర్ఫ్లో అయి చింతకుంట కు చేరుతుందన్నారు వంతెన నిర్మాణం చేస్తే మినహా రోడ్డు నిలిచే పరిస్థితి లేదు. మున్సిపల్ అధికారులు 3.60 కోట్లు బీటీ రోడ్డు వేస్తున్నట్లు అంచనా రూపొందించడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు అధికారులు సి సి రోడ్డు వేసే చోట.. బీ టి రోడ్డు వేస్తున్నారు.. బీ టి రోడ్డు వేసే చోట సీ సీ రోడ్డు వేస్తున్నారు.మున్సిపల్ నోడల్ ఏజెన్సీ.. అన్ని విభాగాలను సమన్వయం చేసుకోవాలన్నారు ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు లో నడి రోడ్డు పై నిర్మాణం చేపట్టినా మున్సిపల్ అధికారులకు కళ్ళు కనపడుతలేవా...దీనికి టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యులు.. కాదా అని నిలదీశారన్నారు జగిత్యాల లో అభివృద్ధి పనులకు గతంలో ఐ డి ఎఫ్ సి నుండి, టీయు ఐ డి ఎఫ్ సి నుండి నిధులు మంజూరయ్యాయి. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జగిత్యాల పట్టణానికి నగర బాట లో నిధులు ఇచ్చారన్నారు.ప్రభుత్వం సాధారణ నిధులతో చేపట్టేందుకు వీలు లేని పనుల కోసం స్పెషల్ గ్రాంట్ మంజూరు చేస్తుంది.ప్రభుత్వానికి గుర్తింపు తీసుకొచ్చే పనులను కలెక్టర్ దృష్టి సారించి, పరిశీలించాలన్నారు రోడ్డు పై నిర్మాణాలు చేపడుతుంటేఅధికారులు నిద్ర పోతున్నారా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు పరిశీలించి రోడ్డు ప్రాధాన్యత గుర్తించాలి. అనుమతులకు భిన్నంగా ఉన్న వాటిని తొలగించి,,60 ఫీట్ల రోడ్డు ఉపయోగంలోకి తీసుకురావాలి. 16 మంది కమిషనర్లు మారిన తర్వాత కూడా కమిషనర్ బాధ్యత గా వ్యవహరించకపోతే ఎలా అని నిలదీశారు. రోడ్డు 60 ఫీట్లు ఉంటే, కనీసం 40 ఫీట్ల రోడ్డు వేయాల్సి ఉండగా సీ సీ రోడ్డు 21 ఫీట్లు వేశారు..వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదన చేయాలి. రోడ్డు నిర్మాణం కోసం స్పెషల్ గ్రాంట్ నిధులు10 కోట్లు కేటాయించాలి. జగిత్యాల పట్టణానికి యావరు రోడ్డు.. ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు ప్రధానమైనవి.. అనుమతులకు భిన్నంగా నిర్మాణం చేపట్టిన వాటిని తొలగించడంతో పాటు, అధికారులకు చర్యలు తీసుకోవాలన్నారు ఐదేళ్ల మున్సిపల్ పాలన చూసినంజెండా మార్చగానే సరిపోదు. పాలకుల ఆలోచన విధానం మారాలి.. నిబంధనలకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాలు తొలిగించి, చర్యలు చేపట్టాలి..అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నటిగా కష్టపడుతూనే ఉంటా

‘‘గతేడాది ‘సంక్రాంతికి వస్తున్నాం’తో మరిచిపోలేని పండగ విజయాన్ని అందుకున్నా. ఇప్పుడు ‘అనగనగా ఒక రాజు’తో మరోసారి ప్రేక్షకుల మనసుల్ని దోచుకుంటాననే నమ్మకముంది’’ అంటోంది నటి మీనాక్షి చౌదరి. ‘‘ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఆసక్తికర కథతో రూపొందిన చిత్రమిది. దీంట్లో నా పాత్ర పేరు చారులత. నేనిలాంటి పూర్తిస్థాయి కామెడీ పాత్ర చేయడం ఇదే తొలిసారి. నా గత సినిమా ‘సంక్రాంతికి వస్తున్నాం’ కామెడీగా ఉన్నా.. నా పాత్ర కాస్త సీరియస్‌గానే ఉంటుంది. చిత్ర పరిశ్రమలో మనం స్థిర పడిపోయాం అని అనుకోవడానికి ఏం ఉండదు. నా దృష్టిలో సినీ ప్రయాణం అనేది ముగింపు లేని పరుగు పందెమే చేతిలో నిత్యం పని ఉండాలంటే విభిన్న పాత్రలు చేస్తూ నిర్విరామంగా పరిగెడుతూనే ఉండాలి. ఇంతమంది ఉన్న ఈ పరిశ్రమలో మనకే అవకాశాలు రావాలంటే.. వాళ్ల చిత్రాలకు మనం ఉండటం వల్ల ఏదోక ఉపయోగం ఉంటుందని దర్శక నిర్మాతలు నమ్మగలగాలి. దీనికోసం నటిగా నేను వందశాతం కష్టపడుతుంటా.

NINADAM CINEMA

# తెలుగు తెరపై సంక్రాంతి సందడి

## రాజాసాబ్‌తో మొదలైన వసూళ్ల జోరు

సంక్రాంతి పండగకు వచ్చే ప్రతి సినిమానీ ప్రేక్షకులు ఆదరిస్తారనే ఓ భరోసా పరిశ్రమలో కనిపిస్తుంటుంది. అందుకే పండగే లక్ష్యంగా పలు సినిమాలు తెరకెక్కుతూ ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. ఈసారి పండగకు ప్రేక్షకుల ముందుకొస్తున్న తెలుగు సినిమాలు... ఐదు. వాటిలో అగ్ర కథానాయకుల సినిమాలున్నాయి, యువ తారల సినిమాలూ ఉన్నాయి. వీటన్నిటి థియేట్రికల్ వ్యాపార లావాదేవీల విలువ రూ.600 కోట్లు పైమాటే అనేది పరిశ్రమ వర్గాల లెక్క. ఇదివరకు ఏ సీజన్‌లోనూ ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరగలేదు. ఈ సినీ సంక్రాంతి ఎంత తిరిగి రాబట్టుకుంటుందో కానీ... ప్రేక్షకుల్లో ఉత్సాహం మాత్రం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రభాస్ ’ది రాజాసాబ్’, చిరంజీవి కథానాయకుడిగా నటించిన ’మన శంకరవరప్రసాద్‌గారు’ చిత్రాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చాయి. తెలంగాణలో ముందస్తు ప్రదర్శనలు లేకపోయినా, తొలి ఆట తర్వాత మిశ్రమ స్పందన వచ్చినా ’ది రాజాసాబ్’ తొలి రోజు వసూళ్లు అదిరి పోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభాస్ మేనియాకి తగ్గట్టుగానే తొలి రోజూ రూ.112 కోట్లు వసూళ్లు వచ్చాయని నిర్మాత తెలిపారు. రెండో రోజూ స్థిరమైన వసూళ్లతో సినిమా థియేటర్లని కళకళలాడిరచింది. సినిమాకి మిశ్రమ స్పందన లభించిన తర్వాత చిత్రబృందం వెంటనే స్పందించి, కొన్ని కొత్త సన్నివేశాల్ని జోడిస్తూ అనవసరమైన సన్నివేశాల్ని తొలగించి సినిమాకి వేగం పెరిగేలా చేసింది. అమెరికా మార్కెట్‌లో ఈ సినిమా ఇప్పటికే 2 మిలియన్ డాలర్ల మార్క్‌ని అధిగమించింది.



ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రదర్శనల తోనే విడుదలైన చిరంజీవి ’మన శంకరవరప్రసాద్‌గారు’ సినిమాకీ అదిరిపోయే ప్రారంభం దక్కింది. అమెరికాలో ప్రీమియర్ షోలతోనే ఈ సినిమా మిలియన్ డాలర్ మార్క్‌కి చేరువైపోయింది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ కలిసి నటించిన సినిమా కావడం, విజయాలకి కేరాఫ్‌గా నిలుస్తున్న అనిల్ రావిపూడి దర్శకత్వం వహించడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటైన ప్రారంభ వసూళ్లతోనే ఈ సినిమా ప్రదర్శితమవుతోంది. ఈసారి విడుదలవుతున్న ప్రతి సినిమా కూడా వినోదానికి గ్యారెంటీ అన్నట్టుగా ఊరించాయి. అన్ని సినిమాలూ కుటుంబ వినోదంతో రూపొందిన సినిమాలు కావడమే అందుకు కారణం.13న రవితేజ ’భర్త మహాశయులకు విజ్ఞప్తి’, 14న నవీన్ పొలిశెట్టి ’అనగనగా ఒక రాజు’, అదే రోజున శర్వానంద్ ’నారీ నారీ నడుమ మురారి’ చిత్రాలు విడుదలవుతున్నాయి. వీటి ప్రచార చిత్రాలు వినోదంతో ఊరిస్తున్నాయి. మిగతా సినిమాలతో పోలిస్తే, ఈ మూడు సినిమాలు పరిమిత వ్యయంతో రూపొందినవే. అయితే పండుగ సందర్భంగా ఇంటిల్లిపాదినీ అలరించే వినోదంతో వచ్చిన చిన్న సినిమాలూ గతంలో ఘన విజయాల్ని అందుకున్నాయి. అందుకే చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి పండగ సినిమాపైనా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి.



## సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్

’జన నాయగన్’కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ’జన నాయగన్’ టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787